



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబరు 18, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




## కాంగ్రెస్ తెలంగాణను మోసం చేసింది

- ఆయన రేవంత్ రెడ్డి కాదు..రైఫిల్ రెడ్డి
- మన దేశంలో ప్రజాస్వామ్యంలో రావాల్సిన పరిణితి రాలేదు
- ఎన్నికలు వస్తే అమెరికా లాంటి దేశాల్లో ఇలాంటి సభలు జరగవు
- 2004 ఎన్నికల్లో గెలిచాక కాంగ్రెస్ తెలంగాణను మోసం చేసింది
- ధరణి పోతే జుట్లు ముడేసుడు.. పంచాయితీలు పెట్టుడే..
- రైతుల రక్తం తాగేందుకేనా ధరణిని బంగాళాఖాతంలో వేసేది..?
- కాంగ్రెస్‌ను నిలదీసిన సీఎం కేసీఆర్
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- ఏదైనా సమస్య ఉంటే పరిష్కారం చేద్దాం..

జనగాం

రేవంత్‌రెడ్డికి ఆయన పార్టీ నేతలే రైఫిల్ రెడ్డి అని పేరు పెట్టారని సీఎం కేసీఆర్ ఎద్దేవా చేశారు. చేర్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ రేవంత్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రేవంత్‌రెడ్డి ఉద్యమకారులపై తుపాకులు పట్టుకుని తిరిగాడని గుర్తు చేశారు. ఉమ్మడి ఏపీలో ఆంధ్రోళ్ల బూట్లు మోశాడని మండిపడ్డారు. ఇప్పుడు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని, పిచ్చికుక్కలు మొరిగితే పట్టించుకుంటామా అని దుయ్యబట్టారు. 'మన దేశంలో ప్రజాస్వామ్యంలో రావాల్సిన పరిణితి రాలేదు. ఎన్నికలు వస్తే అమెరికా లాంటి దేశాల్లో ఇలాంటి సభలు జరగవు. అక్కడ టీవీల్లో చర్చలు పెడతారు. ప్రజాస్వామ్యంలో పరిణితి సాధించిన దేశాలు బ్రహ్మాండంగా దూసుకుపోతున్నాయి. మనదగ్గర ఎన్నికలు వస్తే నేరాలు ఘోరాలు, అబాంఢాలు పుట్టుకొస్తాయి. ఎన్నికల్లో ఎవరో చెప్పారని నిర్ణయం తీసుకోవద్దు. అన్ని విషయాలపై చర్చించి ఓటు ఎవరికేయాలో నిర్ణయం తీసుకోవాలి. ఎన్నికల్లో అభ్యర్థితో పాటు పార్టీ చరిత్రను పరిశీలించాలి. మనం వేసే ఓటు

## కూసుకుంట్ల ఓటమిని కొని తెచ్చుకుంటున్నారా?




క్యాడర్ ను కలుపుకపోవడంలో విఫలం అవుతున్నారా??

సంస్థాగతంగా పార్టీ బలోపేతమే అయినప్పటికీ, నాయకుడిగా ముందుండి నడిపించడంలో కూసుకుంట్లదే వైఫల్యమా???

ఒకవైపు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పార్టీ వీడినా?, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు స్రవంతి చేరిక వల్ల చేకూరిన లాభం ఎంత??

ఎన్నికల ఇన్చార్జిలుగా ఒకే సామాజిక వర్గానికి పెద్ద పీఠ వేశారన్న విమర్శలలో నిజమెంత?

బీఎస్పీ అభ్యర్థి శంకరాచారి నామినేషన్ ఉపసంహరణ వెనుక బీఆర్ఎస్ హస్తం ఉన్న మాట నిజమేనా??, ఒకవేళ నిజమే అయితే ఈ ఎత్తుగడ ఫలించేనా??

ఒకవైపు బాహుబలి లాంటి క్యాడర్... మరొకవైపు సంక్షేమ పథకాల లబ్ధిదారులు వెరసి ఎటు చూసినా మునుగోడు గడ్డపై గులాబీ జెండా ఎగరేయాల్సిన కూసుకుంట్ల... మరెందుకు తడబడుతున్నారు??

**ఈ అంశాలన్నింటిపై త్వరలో వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ దిన పత్రికలో విశ్లేషణాత్మక సమగ్ర కథనం**

## అధికారికంగా తెలంగాణ విమోచన దినం

## పాక్‌నూ కాటేస్తున్న వాయుకాలుష్యం

- పాకిస్తాన్‌లోనూ విషపూరితంగా గాలి అత్యంత
- అనారోగ్యం బారిన పడుతున్న లక్షలాది మంది ప్రజలు
- వాహన ఉద్గారాలు, పారిశ్రామిక కాలుష్యం, పంటలను కాల్చడం కారణంగానే కాలుష్యం






- గల్ఫ్ బాధితులు.. సింగరేణి కార్మికులు.. పెట్రోల్ తగ్గింపు.. సెప్టెంబర్ 17..: అమిత్ షా విడుదల చేసిన బీజేపీ మేనిఫెస్టో వివరాలివే...
- సకల జనుల సౌభాగ్య తెలంగాణ 'మన మోదీ గ్యారెంటీ... బీజేపీ భరోసా' పేరుతో విడుదల
- ప్రజలందరికీ సుపరిపాలన
  - సమర్థవంతమైన పాలన
- రైతే రాజు... అందరికీ ఆహార భద్రత... నారీ శక్తి సహా పలు అంశాలు
- సరికొత్త విద్యాశ్రీ, వైద్యశ్రీ



## భూ పంపిణీపై సీఎం వైఎస్ జగన్ ట్వీట్

అమరావతి: భూ పంపిణీపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. "దశాబ్దాలుగా తాము సాగు చేస్తున్న భూములకు అనుభవదారులుగా ఉన్న రైతన్నలకు నేడు మన ప్రభుత్వంలో పూర్తి హక్కులు కల్పించాం, అలాగే పలువురికి కొత్తగా డీకేటీ పట్టాలను కూడా అందజేశాం" అని సీఎం పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా మన ప్రభుత్వంలో భూముల రీసర్వే కార్యక్రమం చేపట్టాం. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి పేదవాడిని గుండెల్లో పెట్టుకుని, ముందుకు నడిపించే కార్యక్రమం ఈ 53 నెలల పాలనలో జరిగింది. పేదవారిపై ప్రేమ చూపిస్తూ నేనెప్పుడు మాట్లాడినా ఆ మాటలు పెత్తందారులకు నచ్చవు. కానీ మన ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమవకుండా పేదల పట్ల ఎంత చిత్తశుద్ధితో.. బాధ్యతతో వ్యవహరిస్తోందో చెప్పేందుకు ఈ రోజు జరుగుతున్న కార్యక్రమమే నిదర్శనం" అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.

## ఆర్బీఐ మాజీ గవర్నర్ ఎస్ వెంకటరమణన్ కన్నుమూత



న్యూఢిల్లీ నవంబర్ 18 : ఆర్బీఐ మాజీ గవర్నర్ ఎస్ వెంకటరమణన్ కన్నుమూశారు. ఆయన వయసు 92 ఏళ్ళు. అనారోగ్యం కారణంగా ఆయన ఆదివారం ఉదయం ప్రాణాలు విడిచినట్లు కుటుంబీకులు వెల్లడించారు. ఆర్బీఐ 18వ గవర్నర్‌గా వెంకటరమణన్ బాధ్యతలు నిర్వర్తించారు. 1990 నుంచి 92 వరకు ఆయన ఆ పోస్టులో ఉన్నారు. కేంద్ర ఆర్థిక శాఖలో ఆయన 1985 నుంచి 1989 వరకు ఆర్థిక కార్యదర్శిగా కూడా చేశారు. ఆయనకు గిరిజా, సుధా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## ఓటుకు రూ.10 వేలు!

రూ.200 కోట్లు ఖర్చు పెట్టి 2 వేల కోట్ల విలువైన భూములు కొట్టేసే కుట్ర

కామారెడ్డి ప్రజల భూముల్ని కాపాడేందుకే కాంగ్రెస్ నన్ను బరిలో నిలిపింది

నన్ను కుక్క అంటున్న కేసీఆరే వీధికుక్క.. ఆయన కొడుకు పిచ్చికుక్క

ఆ కుక్కలను పొలిమేరల వరకు తరిమికొడతాం: రేవంత్‌రెడ్డి



కామారెడ్డి, నవంబరు 18 : కామారెడ్డిలో ఓటుకు రూ.10 వేల చొప్పున పంచి గెలవాలని కేసీఆర్ చూస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కామారెడ్డి నియోజకవర్గంలోని రైతుల భూములపై కేసీఆర్ కన్ను పడిందని, కాబట్టే, ఓటుకు రూ.10 వేలు ఇచ్చి మొత్తం 200 కోట్లు ఖర్చు చేసి గెలిచాక రూ.2 వేల కోట్ల విలువైన భూములను గుంజుకునేందుకు కేసీఆర్ మాస్టర్‌ప్లాన్ వేశారన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట, భిక్కనూర్ మండల కేంద్రాలలో శనివారం కార్నర్ మీటింగ్‌లలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కామారెడ్డి రైతుల భూములను కాపాడేందుకే కాంగ్రెస్ అధిష్ఠానం తనను కేసీఆర్‌పై పోటీకి దింపిందని.. రైతుల భూములపై ఎవరి కళ్లు పడినా వారి గుడ్లు పీకి గోటీలాడుతానని హెచ్చరించారు. గజ్వేల్‌లో పేద రైతుల వేల ఎకరాల భూములను కబ్జా చేసిన కేసీఆర్.. అక్కడ ఓటమి భయంతో ఉన్నారని, ఆయన కన్ను ఇప్పుడు కామారెడ్డి రైతుల భూములపై పడిందని చెప్పారు. కేసీఆర్ కాలనాగులాంటి వాడని.. ఆయనకు ఓటు వేస్తే పాముకు పాలుపోసి పెంచినట్లేనని, అనకొండలా భూములను మింగేస్తాడని విమర్శించారు.

# కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సంస్థాన్‌లో దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే తప్పదు భారీ మూల్యం!



## రాయికల్ మండలంలో రోడ్డు షో లో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 18రాయకల్ పట్టణ, మండలంలో జగిత్యాల నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ కు మద్దతుగా మండలంలో పలు గ్రామాలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ కార్నర్ మీటింగ్,రోడ్డు షో లో పాల్గొన్నఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ రమణ గారు ,జడ్పీ చైర్పర్సన్ దావవసంత సురేష్ ,మాజీ మంత్రివర్యులు రాజేశం గౌడ్, రాయికల్ పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు యువకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు



## సిఐఎస్ఎఫ్ బ్యారక్ పరిశీలన

మందమర్రి, నవంబర్ 18,వార్త మిర్రర్:-పట్టణంలోని సిఐఎస్ఎఫ్ బ్యారక్ ను రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం ప్రిన్సిపాల్, జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు, చీఫ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి రామ బ్రహ్మాచారి లు సందర్శించారు.ఈ సందర్భంగా వారు సిఐఎస్ఎఫ్ క్యాంపు ప్రాంగణాన్ని పరిశీలించి, కొత్తగా మంజూరైన జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభించడానికి సాధ్యాసాధ్యాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ జి మహేందర్ రెడ్డి,పట్టణ ఎస్ఐ పి చంద్రకుమార్, సింగరేణి సంస్థ ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఎస్ అండ్ పిసి ఏరియా ఎస్ఎస్ఓ రవి, సెక్యూరిటీ అధికారులు, సివిల్ ఇంజనీర్, స్థానిక న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు

మందమర్రి, నవంబర్ 18, వార్త మిర్రర్:-క్రమశిక్షణగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని మందమర్రి సిఐ జి మహేందర్ రెడ్డి సూచించారు. పట్టణంలోని మంజునాథ్ ఫంక్షన్ హాల్లో శనివారం సింగరేణి కళాశాలల జూనియర్, డిగ్రీ, పిజి కళాశాలల ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా కార్యక్రమాలలో పాల్గొని, ఆటపాటలతో ఆనందంగా గడిపారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి సిఐ జి మహేందర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ పి చంద్రకుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ,ఆడపిల్లలు క్రమశిక్షణతో మంచి ప్రవర్తనతో కష్టపడి చదివితే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చునని తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత గురువే ప్రత్యక్ష దైవమని గురువు చెప్పినట్లు చదివితే రాష్ట్రస్థాయి మార్కుల తోపాటు ఉన్నత ఉద్యోగాలు సంపాదించి, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని సూచించారు. ఆడపిల్లలు సోషల్ మీడియాలో ఎక్కువగా ఉండకూడదని, చాలామంది పోకిరీలు ట్రాప్ చేస్తున్నారని,విద్యార్థుల మిస్సింగ్ కేసులో ఎక్కువగా ఈ ట్రాప్ లో పడిన వారే అధికమని తెలిపారు. కష్టపడి పిల్లల భవిష్యత్తుకు కష్టపడుతున్న తల్లిదండ్రులకు చెడ్డపేరు తీసుకురాకుండా సోషల్ మీడియాకు వీలైనంత దూరంగా ఉండి, చదువు శ్రద్ధ చూపెట్టాలన్నారు.త్వరలోనే కళాశాల ప్రాంగణంలో మహిళల భద్రత పై అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ హీరాలాల్ ఉపాధ్యాయ, ప్రిన్సిపాల్ సుష్మా, రాజేశం, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

మందమర్రి,నవంబర్ 18, వార్త మిర్రర్:-పట్టణంలోని అన్ని వార్డులలో శనివారం సైతం బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని 4వ వార్డ్, 19వ వార్డ్,20వ వార్డు తదితర వార్డులలో ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ,ప్రజల కోసం పనిచేసేది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బాల్క సుమన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ మరో మారు అధికారంలోకి వస్తే 400 రూపాయలకు గ్యాస్, ప్రతి పేద మహిళలకు 3వేల రూపాయలు, ప్రతి ఇంటికి ఐదు లక్షల భీమా అమలు చేస్తుందని వివరించారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని, వారివి ఆచరణ సాధ్యం కానీ హామీలు అని ఆరోపించారు.చెన్నూర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నీ అనుచరుల ఒంటెద్దు పోకడలకు నష్టపోతున్న బిఆర్ఎస్ శ్రేణులు దూరమవుతున్న బిసి క్యాడర్

### గ్రామ శాఖ అధ్యక్షుల అడ్రస్ లేదు ప్రచారంలో కనిపించని గ్రామ సర్పంచ్






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామంలో రెండు వర్గాల పేరుతో బిఆర్ఎస్ పార్టీ రెండు గ్రామ శాఖలు ఉన్న ఎవరికి బాధ్యతలు లేకపోవడం విచిత్రం.! బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు ప్రచారంలో కనపడకపోవడం అదొక విచిత్రం.! టిఆర్ఎస్ పార్టీని ఎన్నో ఏళ్లుగా గులాబీ జెండాను భుజంపై మోస్తూ పార్టీని నమ్ముకుని గ్రామములో పనిచేస్తున్న సగర సంఘం నాయకులు రామాలయ చైర్మన్ వడ్డేపల్లి రాములు కు సగర సంఘం అధ్యక్షులు బాకారం వెంకటేష్ కు బాధ్యతలు ఏవి.! బిఆర్ఎస్ నాయకులు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సికిలమెట్ల ప్రభాకర్ కు పార్టీలో స్థానం ఎక్కడ.! బీసీ నాయకులకు బిఆర్ఎస్ లో ప్రత్యేక స్థానం లేదా.! ఈమధ్య బీసీ నాయకుడు ఏపూరి మహేష్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ ఇన్చార్జిలు పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని బీసీలను అణగదొక్కుతున్నారని బహిరంగ ప్రకటనలు చేశాడు ఏపూరి మహేష్" స్పందించని అధిష్టానం.! ఇది ఇలా ఉన్న" బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బిసి పతాధికారులు కొందరు బీసీలను అవమాన పరుస్తున్నారని బిఆర్ఎస్ లో బీసీలకు తగిన గౌరవం లేదని "ఇన్చార్జిల ఒంటెద్దు పోకడలతో "డబ్బు మదంతో" విర్రవీగుతున్నారని బిఆర్ఎస్ పార్టీని వీడిన బీసీ నాయకులు" మాజీ రజక సంఘం అధ్యక్షులు ఉప్పల రాజయ్య"గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు అంద యాదయ్య"చేనేత పద్మశాలి జిల్లా యువజన నాయకులు వీడెం సాయి కిషోర్"గంగపుత్ర సంఘం అధ్యక్షులు రాసమల్ల ఆంజనేయులు"సీనియర్ గౌడ సంఘం నాయకులు అంతటి ఇస్తారి"ప్రభుత్వ పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ దూసరి వెంకటేష్ గౌడ్"సగర సంఘం నాయకులు గోల్లూరు బిక్షమయ్య"కొందరి నిర్లక్ష్యం వల్ల పార్టీ మారిన పార్టీ అధినాయకత్వం ఎమ్మెల్యే అభ్యర్థి స్పందించక పోవడం విడ్డూరం.! బిఆర్ఎస్ "పార్టీ విజయానిక "వీళ్ళ ప్రవర్తన పార్టీ వినాశనానిక" అనేది గ్రామ రాజకీయ నాయకులు విశ్లేషకులు అంటున్నారు ఇకనైనా పార్టీ అధిష్టానం ఇన్చార్జిలపై చర్యలు తీసుకుంటే మునుగోడు నియోజకవర్గంలో "బిఆర్ఎస్ గెలుపు కు అవకాశం ఉంటుందని"సంస్థాన్ లో కారు వేగం" పుంజుకుంటుందని అంటున్నారు ఇప్పటికైనా" స్వలాభం మాని"షో "ఫేక్ లీడర్ లని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పక్కకు తప్పించాలని బీసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు లేని ఎడల సంస్థాన్ లో బిఆర్ఎస్ కనుమరుగు అవుతుందని అంటున్నారు రాజకీయ విశ్లేషణకులు

# విద్యావంతుని వినూత్న ఎన్నికల ప్రచారం.!

### ఆలేరు స్థానిక సమస్యలపై బిక్షాటన చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి కందడి మణిపాల్‌రెడ్డి





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ఆలేరు నియోజకవర్గంలో తెలంగాణ బతుకమ్మ పార్టీ అభ్యర్థి కందాడి మణిపాల్ రెడ్డి వినుత్న ప్రచారం చేశారు ఆలేరు సమస్యలపై బిక్షటన చేశారు అనేక సమస్యల వలయంగా మారిందని ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గం లో అభివృద్ధి లేదని అన్నారు మండలాలు ఏర్పాటు చేసిన ఆఫీస్ లన్ని అద్దె కొంపలో నడిపారని లో అన్నారు నిరుపేదలకు ఇండ్లు లేవు "యువతకు ఉపాధి లేదు" నియోజకవర్గానికి నిధులు లేవు" రోడ్లు కూడా లేవు" రైల్వే ట్రాక్ సంవత్సరాలు గడచిన పూర్తికాలేదని అభివృద్ధి చేయడం అధికార పార్టీకి శ్రద్ధ లేదన్నారు ఎన్నికలు వచ్చేసరికి మళ్లీ ఉచిత పథకాలతో మద్యం" డబ్బుతో" మన ముందుకు వచ్చి యువతని సోమరిపోతుల్లాగా.! తయారు చేస్తున్నారని అన్నారు.! ఓటుకు 2000 /3000 ఇచ్చి ఎమ్మెల్యే కావచ్చు అనే ధీమాతో వస్తున్న వారికి ఆలేరు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు కందాడి మణిపాల్ రెడ్డి యాదగిరి గుట్ట అభివృద్ధి చెప్పుకుంటూ "రియల్ ఎస్టేట్ వ్యాపారంతో కుమ్మక్కై "భూ దందాలు చేస్తూ రౌడీయిజం "చేస్తూ వేల కోట్లు సంపాదించారని అన్నారు ఆలేరు ప్రజలారా.! ఆలోచించాలి.! చట్టసభల్లో పేదల గురించి మాట్లాడే నాయకుడే కావాలంటే"మైకు" గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.! ధన ప్రభావంతో గెలిచిన అభ్యర్థులు వారి వ్యక్తిగత అభివృద్ధిని కోరుకుంటున్నారని తెలుసుకోవాలని చెప్పారు నేను కొన్ని సంవత్సరాలుగా పదవులు ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల కోసం పనిచేశానని తెలంగాణ అమరుల కుటుంబాల కోసం.! ఎన్నో కార్యక్రమాలు చేశానని రైతు సమస్యలపై నిత్యం అలుపెరగని కార్యక్రమాలు నిర్వహించాలని "విద్యా వైద్యం" ఉపాధి కోసం" ప్రభుత్వం పై ఎన్నో పోరాటాలు చేశానని ప్రభుత్వం నా ప్రజా పోరాటాన్ని అడ్డుకున్న భయపడకుండా ప్రజల పక్షాన నిలబడ్డానని తెలిపారు ఈ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి చట్టసభలకు పంపించాలని కోరారు చట్ట సభల్లో పేదల గురించి మాట్లాడే నాయకుడే లేరన్నారు నాకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందడి మణిపాల్ రెడ్డి

## టెస్లా కార్లపై సుంకం తగ్గింపు.. ససేమిరాఅంటున్న టాటా.. మహీంద్రా. .అదే బాటలో ఇతర సంస్థలు

టెస్లా ఎలక్ట్రిక్ కార్లకు దిగుమతి సుంకం తగ్గించాలని కేంద్రం నిర్ణయిస్తే తీవ్రంగా వ్యతిరేకించాలని దేశీయ ఆటోమొబైల్ సంస్థలతోపాటు జపాన్, దక్షిణ కొరియా సంస్థలు భావిస్తున్నాయి. టెస్లా కార్లపై సుంకం తగ్గింపు.. ససేమిరా అంటున్న టాటా.. మహీంద్రా. .అదే బాటలో ఇతర సంస్థలు ఎలన్ మస్క్ సారథ్యంలోని హై ఎండ్ టెస్లా ఎలక్ట్రిక్ కార్లను భారత్ మార్కెట్లోకి అనుమతించేందుకు దిగుమతి సుంకంలో రాయితీలు ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై దేశీయ ఆటోమొబైల్ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆ జాబితాలో మారుతి సుజుకి, హ్యుండాయ్ మోటార్ ఇండియా, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా తదితర కంపెనీలు ఉన్నాయి. దిగుమతి సుంకం తగ్గింపుతోపాటు పలు ఆప్షన్లు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వ అధికార వర్గాలు చెబుతున్నాయి. దేశీయంగా కార్ల మార్కెట్లో వాటాదారులుగా ఉన్న అన్ని సంస్థలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే దిగుమతి సుంకం తగ్గింపుపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రం చెబుతున్నట్లు సమాచారం.కొంత కాలం మాత్రమే టెస్లా కార్లపై దిగుమతి సుంకం తగ్గించాలన్న ప్రతిపాదన ఉందని, దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని అధికార వర్గాలు తెలిపాయి. దీనిపై విధాన నిర్ణయం తీసుకోవడానికి కొంత సమయం పడుతుందని ఓ కేంద్ర ప్రభుత్వ అధికారి చెప్పారు. టెస్లా కార్లపై 15 శాతం దిగుమతి సుంకం తగ్గించాలన్న ప్రతిపాదన కేంద్రం ముందు ఉన్నట్లు ఇంతకుముందు వార్తలు వచ్చాయి.సుదీర్ఘ కాలంగా దిగుమతి సుంకాలు తగ్గించాలని టెస్లా కోరుతున్నది. అలాగైతేనే భారత్ మార్కెట్లో చౌకగా విద్యుత్ కార్ల తయారీ సాధ్యం అవుతుందని, విదేశాలకు ఎగుమతి చేసుకోవచ్చునని వాదిస్తోంది. కానీ టెస్లా వాదనను టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా తిప్పి కొడుతున్నాయి. ఇప్పటికే ఎలక్ట్రిక్ వెహికల్స్ తయారీపై గణనీయ పెట్టుబడులు పెట్టిన నేపథ్యంలో తమ కార్ల విక్రయాలపై ప్రభావం చూపుతుందని ఈ సంస్థలు చెబుతున్నాయి.దేశీయంగా ఇంతకుముందు పెట్టుబడులు పెట్టిన కంపెనీలకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి.. తాజా దిగుమతి సుంకం తగ్గింపు ప్రతిపాదన వ్యతిరేకం అని టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా తేల్చి చెప్పాయి. ఇప్పటికే ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సియేటివ్ (పీఎల్ఐ) కింద కార్ల తయారీకి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నాయి.జపాన్ కార్ల తయారీ కంపెనీలు ఇప్పటికీ భారత్ మార్కెట్లోకి ఎలక్ట్రిక్ కార్లను ఆవిష్కరించలేదు. కానీ, తమ భవిష్యత్ హైబ్రీడ్ కార్ల మార్కెట్ పై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. టెస్లా కార్లపై దిగుమతి సుంకం తగ్గింపు విషయమై అన్ని కార్ల తయారీ సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ది సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్) ప్రతినిధులు చెబుతున్నారు.



## జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

మందమర్రి, నవంబర్ 18, వార్త మిర్రర్:-మండలం పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చెన్నూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారానికి చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీ కృష్ణ హాజరై, ఇంటింటికి వెళ్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు.చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వివేక్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## బాధితునికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం

నాగారం,వార్త మిర్రర్,నవంబర్18:నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సాయి ధరణి కాలనీలో నివాసం ఉంటున్న సున్నం శ్రీనివాస్ కుమారుడు సాయి వర్ధన్ దీపావళి రోజు ప్రమాదవశాత్తు గాయపడ్డాడు.చేతులు, ముఖం కాలిపోవడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.



## కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకి పెరుతున్న ఆదరణ

### గ్రామ గ్రామాన చేరికలతో నిత్య

### శోభాయమానంగా విరాజిల్లుతున్న కాంగ్రెస్ పార్టీ

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 18సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తోటపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్, రైతు సమన్వయ కమిటీ గ్రామ ఆదక్షులు బోయినిపల్లి రాంచందర్ రావు చందర్ రావు కి మానకొండూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బెజ్జంకి మండల పరిధిలోనిదాచారం ,ముత్తన్నపేట, చీలపూర్ ,చీలపూర్ పల్లిలో మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన వివిధ పార్టీల చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలకు కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఒగ్గు దామోదర్,బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం

## రైతు బందు పథకం ప్రజలందరికీ చేరాయి

### జడల ఆది మల్లయ్య మార్కెట్ కమిటీ చైర్మన్

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ లోని 1వ వార్డులో ( శివనేనిగూడెం) ఎన్నికల ప్రచారంలో భాగంగా జడల ఆది మల్లయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గతంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం, రైతు బందు పథకం ప్రజలందరికీ ఎలా చేరాయో చేరుతున్నాయో అది మీ అందరికీ తెలుసు అలాగే మేనిఫెస్టోలో ప్రకటించిన సౌభాగ్య లక్ష్మి పథకం కింద తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు 3000 రూపాయలు , తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ కేసీఆర్ 5,00,000 భీమా వంటి పథకాల గురించి వివరించి కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తి లింగయ్య గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు పోన్నం లక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బొబ్బలి బిక్షం రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రుద్రవరం పద్మ యాదయ్య, పి ఎ సి డైరెక్టర్ కర్రె శ్రీశైలం ముఖ్య నాయకులు దాదే విట్టల్ రెడ్డి, కన్నెబోయిన వెంకన్న, చోప్పరి మల్లేష్, అమరోజు నవీన్, రుద్రవరం లింగస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



### ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 50 మంది బి ఆర్ ఎస్ లో యువకులు చేరిక

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ 9వ వార్డు లో కౌన్సిలర్ బెల్లీ సత్తయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో 50 మంది యువకులు బిఆర్ఎస్ లో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగిని బిక్షం రెడ్డి, ఆగు అశోక్, మహేష్, బొడ్డుపల్లి చంద్రయ్య, పాలకూరి శివ, ఉయ్యాల వికాస్, ప్రశాంత్ గౌడ్, నాతి శ్రీకాంత్, మహేష్ పాల్గొన్నారు



## తెల్లాపూర్ మున్సిపాలిటీలో కాట రోడ్ షో

### ఘన స్వాగతం పలికిన నాయకులు, గ్రామస్తులు

### చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మనవి..

తెల్లాపూర్ క్రైమ్ మిర్రర్: ప్రచారంలో భాగంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామం నుండి రోడ్ షో గా బయలుదేరి సందుగూడెం, ఈదుల నాగులపల్లి, కొల్లూరు గ్రామాలలో నిర్వహించిన ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అన్ని సంఘాల ప్రజలు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వెలిమెల గ్రామం కురుమ సంఘం సభ్యులు, ఈదుల నాగులపల్లి నారాయణ చారి వారి బృందం, సందు గూడ లోని వడ్డెర సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# మరింత అభివృద్ధికి మరొక్కమారు బిఆర్ఎస్‌ను ఆదరించండి

### అభివృధి ప్రదాత సబితమ్మకు ప్రజా నీరాజనాలు

### మహేశ్వరం మండలం లో సుడిగాలి

### ప్రచారం నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 18 : మహేశ్వరం మండలం ఆకన్ పల్లి,గట్టుపల్లి ,రామచంద్ర గూడ ,పెండ్యాల,కల్వకోల్, దుబ్బచర్ల,సుభాన్ పూర్,అయ్యవారిపల్లి,దిల్వార్ గూడ జాండగూడ, గాంధీనగర్ తండా,కోళ్ల పడకల్, పోరండ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన రోడ్ షోలు,పాదయాత్రల ద్వారా ఓట్లు అభ్యర్తించిన మహేశ్వరం నియోజకవర్గ బి ఆర్ ఎస్ అభ్యర్థి,విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.మహేశ్వరం పల్లె పల్లెన.....గల్లీ గల్లీలో మార్మోగుతున్న బిఆర్ఎస్ అభివృద్ధి-సంక్షేమ నినాదాలు.బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్థాయి..కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఢిల్లీ లో రైతుల ఉసూరు పోసుకున్నారని,కాంగ్రెస్ పార్టీ పక్క రాష్ట్రంలో 3 గంటల విద్యుత్ ఇస్తున్నారు.లావాణి పట్టా భూములకు పూర్తి హక్కులు కల్పిస్తాం...తక్కువ ధరలకు అమ్ముకోవద్దు.....కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలుస్తారు... మీ భూముల ధరలకు రెక్కలు వస్తాయి.ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు పెంచకుండా,ఎన్నికలు ముగిసి ఫలితాలు రాగానే మళ్ళీ ధరలు పెంచుతారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అధికారంలోకి వచ్చిన వెంటనే 400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు.2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు.మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 3 వేలు అందిస్తామని,రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు.మహేశ్వరం నియోజకవర్గములో రైతు బంధు పథకం ద్వారా ఇప్పటివరకు 389 కోట్లు,రైతు భీమా ద్వారా 24 కోట్లు,రుణమాఫీ క్రింద 87 కోట్లు ,ఆసరా పెన్షన్లు 576 కోట్లు,కళ్యాణాలక్ష్మి కింద 108 కోట్లు,షాది ముబారక్ పథకంతో 51 కోట్లు,ముఖ్యమంత్రి సహాయనిది తో 15 కోట్ల సహాయం చేసినట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.నియోజకవర్గములోని పట్టణ ప్రాంతాల్లో 16 కోట్లతో సమీకృత మార్కెట్ సముదాయాలు నిర్మిస్తున్నట్లు,8 కోట్లతో మోడ్రెన్ దోబీ ఘాట్ లు, గొర్రెల పంపిణీకి 42 కోట్లు,చేపల పంపిణీకి 5 కోట్లు,ప్రభుత్వ ఆస్పత్రులో ప్రసవం పొందిన 2029 మంది మహిళలకు కేసీఆర్ కిట్లు, నియోజకవర్గములో 84 కుల సంఘాలకు స్థలాలు కేటాయించి ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయించి నట్లు,తెలిపారు.మన మహేశ్వరం నియోజకవర్గములోని బడంగ్ పేట్,మీర్ పేట్,తుక్కుగూడ,జల్ పల్లి జంట కార్పొరేషన్లు,జంట మునిసిపాలిటీలలో 832 కోట్ల రూపాయల భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ట్ర%శీ%క్ లైన్లు,నాళాల నిర్మాణాలతో వరదనీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. నాలాల అభివృద్ధికి 110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు..తాగునీటి సమస్య లేకుండా చేయటానికి 280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైప్ లైన్లు,ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలో బడంగ్ పేట్,మీర్ పేట్,జల్ పల్లి,తుక్కుగూడ ల పరిధిలోని 11 చెరువులలో 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సుందరికరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడతామన్నారు.మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్,నియోజకవర్గానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.నియోజకవర్గములో 176 కోట్ల రూపాయల భారీ నిధులతో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్లు వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుందన్నారు.1200 కోట్లతో కొత్తపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి,10 కోట్లతో జల్ పల్లిలో 30 పడకల ఆస్పత్రి,6 కోట్లతో మహేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకలుగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా 13 బస్తీ దవాఖానలు,8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లు,16 పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గములో 280 కోట్ల భారీ నిధులతో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని పేర్కొన్నారు.40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేసినట్లు సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.పురాతన దేవాలయాల అభివృద్ధికి 10 కోట్లు,450 కోట్లతో రోడ్ల అభివృద్ధి, పంచాయతి రాజ్ శాఖ ద్వారా 284 కోట్లు,దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 160 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు.



## బై క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత కేసు నమోదు

### అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తే కఠిన చర్యలు

### ఎస్సై డి సుధాకర్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 18మానకొండూర్ నియోజకవర్గ పరిధిలో శనివారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తున్నప్పుడూ కూనవేని పల్లి గ్రామం నుండి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఇల్లంతకుంట ఎస్సై డి సుధాకర్ సిబ్బందితో కలిసి కూనవేని పల్లి గ్రామం కు వెళ్లగా అక్కడ వానారాసి శ్రీనివాస్ అనే వ్యక్తి ఒక ట్రాలీ ఆటో టీఎస్ 12యుడి 1924 గల వహనములో కొన్ని రేషన్ బియ్యం కలిగయుండి అతని ఇంటిలో మరికొన్ని మొత్తం 100 చిన్న సంచులలో దాదాపు 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం కలిగి ఉండడంతో అట్టి బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వనరాసి శ్రీనివాస్ పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దాస సుధాకర్ తెలిపారు.ఈ రేషన్ బియ్యం పట్టుకున్న వారిలో ఎస్సై. డి.సుధాకర్ తో పాటు సిబ్బంది సత్యనారాయణ, తిరుపతి,శ్రీను ఉన్నారు.మండలంలోని ఎక్కడ అయినా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు చేసినా, యువకులు ప్రజలు వెంటనే పోలీసులకు100 నెంబర్ లేదా 8712656372 ద్వారా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్య%శీ%గా ఉంచుతామని ఎస్సై సుధాకర్ తెలిపారు.

### స్నేహితుడికి ఆర్థిక సహాయం



వార్త మిర్రర్ మల్లాపూర్ నవంబర్ 18 :మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామానికి చెందిన బసోజి వెంకటేష్, కొందరు మిత్రులు కలిసి కోరుట్ల అల్లమయ్య గుట్ట ఏరియా కు సంబంధించిన పుట్టవర్ధిని నితిన్ అనే నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి.తనకు తల్లి కూడా గతంలోనే మరణించారు.ప్రస్తుతం రామకృష్ణ డిగ్రీ కాలేజ్ కోరుట్ల లలో డిగ్రీ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు. ఈనెల 5వ తారీఖున ధర్మారం దగ్గర యాక్సిడెంట్లో కాలు విరిగినది తలకు మరియు పొట్ట భాగంలో దెబ్బలు బలంగా తగిలాయి. ప్రస్తుతం కరీంనగర్ అకిరా హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కాలేజీ విద్యార్థులు తన క్లాస్మేట్స్ కొరకు విరాళాలు సేకరించిగా 40,000 రూపాయలు దాతల సహకారంతో అలాగే కాలేజీ యాజమాన్యం 20000 రూపాయలు ఇచ్చారు.మొత్తం 60000 రూపాయలని బాసూజీ వెంకటేష్ ,మిత్రులు వాళ్ళ నాన్న అత్తమ్మలకు అందించారు.



## ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వాడవాడల్లో తిరిగి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి అలాగే కాంగ్రెస్ అధికారం వస్తే జరిగే అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తూ ప్రచారాన్ని వేగవంతం చేస్తునారు ఈ కార్యక్రమంలోబోడ శ్రీను, బోడ స్వామి ,ఎస్కే షరీఫ్ ,బోలుగూరు లింగయ్య, జిట్ట బిక్షం, గంగాపురం గణేష్,పిల్లి నాగేష్,పాల యాదయ్య,చిత్రగంటి యాదయ్య, చిత్రగంటి శ్రీను,జిట్టదుర్గ, జిట్ట చిన్నస్వామి,పాల ఐలయ్య,పోకల సంపత్, గాద శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ పార్టీ

## సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

### మాడుగుల మండలానికి చెందిన వివిధ

### పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

### బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి

### ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఎన్నికల ఇన్చార్జి గోలి శ్రీనివాస్ రెడ్డి

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 18 సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి ఘన విజయాన్ని అందిస్తాయని. తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.మాడుగుల మండలం కొల్కుల పల్లి గ్రామ తండాలు రాజీవ్ నగర్ తండా పుట్టగడ్డ తండా నాయకులు 50మందికి పైగా బిజెపి కాంగ్రెస్ వీడి రైతు సమన్వయ అధ్యక్షుడు బట్టు ధర్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బట్టు భూపతిరెడ్డి, ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ఎన్నికల ఇంచార్జ్ గోలి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ. గతంలో రాజీవ్ నగర్ తండా పుట్టగడ్డ తండకు సిసి రోడ్లు ఇండ్లు ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కులాలకు మతాలకు అతీతంగా బిఆర్ఎస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించి కల్వకుర్తి గడ్డపై మరో మారు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. గత ప్రభుత్వ పాలకుల పాలనలో పేద ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో పేద ప్రజలు అభ్యున్నతే దేయంగా పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కాని హామీలను ఇస్తూ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందని ఆయన దుయ్యపడ్డారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. అందులో భాగంగా ఆదివారం జరగబోయే ఆశీర్వాద సభకు ప్రజలు లక్షకు మంది పైగా రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అమనగల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్, రైతు సమన్వయ అధ్యక్షుడు బట్టు ధర్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బట్టు భూపతిరెడ్డి, మైనార్టీ సభ్యులు సయ్యద్ ఖలీల్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుత్తి బాలస్వామి,పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ, కౌన్సిలర్ రాధామ్మ వెంకటయ్య, డైరెక్టర్ ఎనుమల్ల రమేష్, తోట కృష్ణయ్య, శ్రీను నాయక్, సూర్య నాయక్, సోమ్లా నాయక్, రవీంద్ర నాయక్, గోపాల్ నాయక్, సంతు నాయక్, మత్రు నాయక్, గోస్య నాయక్, శివరాం నాయక్, గౌసే నాయక్, పంతు నాయక్, చందర్ నాయక్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి

## డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ తోనే సాధ్యం

### వెల్దేవి సర్పంచ్ పిల్లి శ్రీకళ సుందర్

అడ్డగుడూర్ నవంబర్ 18 ( వార్త మిర్రర్ న్యూస్)తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామాన అభివృద్ధి సంక్షేమ పథకాలు మరింత ముందుకు కొనసాగాలంటే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ తోనే సాధ్యమైతదని ప్రజలంతా పార్టీలకతీతంగా కారు గుర్తుపై నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని వెల్దేవి సర్పంచ్ పిల్లి శ్రీకళ సుందర్ కోరారు. శనివారం రోజున టిఆర్ఎస్ వెల్దేవి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపసర్పంచ్ మంటిపల్లి రామచంద్రు, గ్రామ శాఖ అధ్యక్షులు కుంభం సోమయ్య , వార్డు సభ్యులు బూత్ ఇన్చార్జీలు గ్రామంలోని కార్యకర్తలు పాల్గొని ప్రచారం చేయడం జరిగింది..

## మూడవసారి కిశోరన్న గెలుపు ఖాయం కలిసొచ్చిన లక్కీ నెంబర్ 3౦3౦39



అడ్డగూడూరు నవంబర్ 18( వార్త మిర్రర్ న్యూస్)తుంగతుర్తి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి తుంగతుర్తి శాసనసభ్యులు డా గాదరి కిశోర్ కుమార్ గులాబీ జెండా ఎగరడం ఖాయమని అడ్డగూడూరు మండల బిఆర్ఎస్వి ఉపాధ్యక్షులు కమ్మంపాటి నరేందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ3వ సారి బరిలో నిలవడం, బ్యాలెట్ లో 3వ నెంబర్ ఉండటం , 3వ తారీఖున ఫలితాలు విడుదలవడంతో తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత అన్న గాదరి కిశోర్ కుమార్ లక్కీ నెంబర్ 9 కావడంతో వారి గెలుపు ఖాయమనే చర్చ తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతోంది. అదేవిధంగా 9వ తేదీన నామినేషన్ దాఖలు చేయడంతో కలిసొచ్చే అంశంగా బిఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయని అన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు కోసం నిరంతరం కృషి

## బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు బాన్నే శేఖర్

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 18ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి గ్రామంలో గడపగడపకు కెసిఆర్ భరోసా పథకాలను వివరిస్తూన్న బి ఆర్ ఎస్ పార్టీ యువనాయకుడు బాన్నే శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు కోసం ప్రతిరోజు విటాయిపల్లి గ్రామంలో డోర్ టు డోర్ ప్రచారంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో బంగారు తెలంగాణకు బాటలు వేయబోతున్న తెలంగాణ భవితకు నమ్మకాన్ని విశ్వాసాన్ని చాటిన ముఖ్యమంత్రి కెసిఆర్ చూసి కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అని బాన్నే శేఖర్ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## తమ కార్యకలాపాలను విస్తరించిన రాయల్ ఓక్ ఫర్నిచర్ షోరూం

## దేశవ్యాప్త విస్తరణలో భాగంగా నగరంలో

## 164వ స్టోర్‌ను ప్రారంభించిన సంస్థ

సికింద్రాబాద్ వార్త మిర్రర్ 18 నవంబర్... భారతదేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ అయిన రాయల్ ఓక్ ఫర్నిచర్ షోరూం ను నగరంలో తమ కొత్త స్టోర్‌ను ప్రారంభించడం ద్వారా హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను విస్తరించింది. రాయల్ ఓక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ్ సుబ్రమణ్యం, మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణ్యం, ఇరినా మోసెస్- హెడ్ హోమ్ డెకర్, నరేష్ - స్టేట్ హెడ్- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్టేట్, తిలక్- విజువల్ హెడ్ మర్చండైజింగ్ అండ్ ప్రశాంత్ కోటియన్ %--% హెడ్- సేల్స్ అండ్ మర్చండైజింగ్ సమక్షంలో ఈ స్టోర్ ప్రారంభోత్సవం జరిగింది. దాదాపు 9,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్ లివింగ్ రూమ్‌లు, బెడ్‌రూమ్‌లు, డైనింగ్ రూమ్‌లు మరియు మరెన్నింటి కోసం విస్తృతమైన ఫర్నిచర్ కలెక్షన్ ను అందిస్తుంది. నాచారం నివాసితులు ఇప్పుడు తమ పరిసరాల్లోనే సోఫాలు, బెడ్‌లు, డైనింగ్ టేబుల్‌లు, కుర్చీలు, రిక్లైనర్లు, పరుపులు, ఇంటీరియర్ డెకర్‌లు మరియు సమగ్రమైన ఆఫీస్ మరియు అవుట్‌డోర్ ఫర్నిచర్‌తో సహా అనేక రకాల స్టైలిష్ మరియు ఫంక్షనల్ వస్తువులను కనుగొనవచ్చు. ఈ స్టోర్ ప్రారంభంతో హైదరాబాద్ ప్రాంతంలో మొత్తం 20 స్టోర్‌లను సంస్థ కలిగి వుంది. రాయల్ ఓక్ ఫర్నిచర్ చైర్మన్ శ్రీ విజయ సుబ్రమణ్యం మాట్లాడుతూ కష్టమర్లకు సరసమైన ధరలలో అత్యుత్తమ ఫర్నిచర్ అందించాలనే రాయల్ ఓక్ నిబద్ధతకు ప్రాతినిధ్యం వహించే మా సరికొత్త స్టోర్‌ను ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ స్టోర్ అధిక-నాణ్యత ఫర్నిచర్‌తో నిజంగా అసాధారణమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.ఈ స్టోర్ అమెరికా, ఇటలీ, టర్కీ, మలేషియా మరియు భారతదేశం నుండి అత్యుత్తమమైన, అత్యంత ప్రత్యేకమైన ఫర్నిచర్‌ను ప్రదర్శిస్తుంది. వీటితో పాటుగా క్యూరేటెడ్ అండ్ ప్రత్యేకమైన 'కంట్రీ కలెక్షన్'ని సైతం ప్రదర్శిస్తుంది. రాయల్ ఓక్ టీమ్‌ను అభినందించిన మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణ్యం మాట్లాడుతూ నాచారం స్టోర్ సిబ్బంది విజయవంతంగా కొనసాగాలని కోరుకుంటున్నానన్నారు.రాయల్ ఓక్ ప్రస్తుతం బెంగళూరు, హైదరాబాద్, ముంబై, కోల్‌కతా, చెన్నై, న్యూ ఢిల్లీ మరియు అహ్మదాబాద్ వంటి 116 కంటే ఎక్కువ ప్రదేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తుంది.



## ప్రజాల జీవితంలో వెలుగులు నింపేలా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నకిరేకల్ వార్తా మిర్రర్:నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం , కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ మెంబర్ %ఉ% మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చామల శ్రీనివాస్ నిర్వహించారువేముల వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ మెంబర్ గా మన నకిరేకల్ నియోజకవర్గం కి చెందిన చామల శ్రీనివాస్ ఉండటం మనకు ఎంతో గర్వకారణం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చూసిన అనంతరం కెసిఆర్ మైండ్ బ్లాక్ అయిందిఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 06 గ్యారంటీ స్కీమ్ లను ప్రకటించిన తర్వాత ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కాలి అవుతున్న సందర్భం చూస్తున్నంఅధికార అహకరంతో వీరవిగుతున్న బిఆర్ఎస్ పార్టీకి ఈ మేనిఫెస్టో ఒక్క చెంపచెటుమా పిసిసి అధ్యక్షులు మాట్లాడిన సారాంశం ని పూర్తిగా భయపెట్టకుండా ఒక్క పదాన్ని పట్టుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 03 గంటల కరెంటు అన్ని దుష్ప్రచారం చేస్తున్నారుఉచిత విద్యుత్ పెట్టింది కాంగ్రెస్ పార్టీతెలంగాణ కోటి రత్నాల వీణ కావాలని అన్ని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందిప్రజాల జీవితంలో వెలుగులు నింపేలా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉండటం చాల సంతోషంఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవిందర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్మాజీచైర్మన్ పూజర్లశంభయ్య,ప్రజాప్రతినిధులు, స్థానిక కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు ఉన్నారు.

# త్రిశంకు స్వర్గంలో హరిత హోటల్ నిర్మాణం

## పైన హై టెన్షన్ వైర్లు.. కింద దేవాదుల పైపులైన్లు...

## ప్రపంచవ్యాప్తంగా రామప్పకు వచ్చే సందర్శకుల కోసం నిర్మాణం

## ప్రమాదం జరిగితే బాధ్యులెవరు

యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప లో అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వాలు...

వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 18ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం పరిసరాల్లో అంత ర్జాతీయ స్థాయిలో ఉండాల్సిన హరిత హోటల్ ను త్రిశంకు స్వర్గంలో నిర్మిస్తున్నారనే ఆరో పణలు వినిపిస్తున్నాయి. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి పట్ల ప్రజా ప్రతినిధులు, అధికారు లు చిత్తశు ద్ధి లేని పనులు చేస్తుండడం పట్ల పర్యాటకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. 800 ఏళ్ల క్రితం ఈ ప్రాంతాన్ని పరిపాలిం చిన కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన రామప్ప దేవాలయానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చిన నేపథ్యంలో ఇక్కడ కల్పించాల్సిన సౌకర్యాలపై చుట్టపు చూపుగా వచ్చి డప్పు కొట్టుకునే కొందరు ప్రజాప్రతినిధులు, అధికారుల తీరుపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప దేవాల యం పరిసరాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక కథనం...హై టెన్షన్ వైర్లు.. దేవాదుల పైపులైన్లురామప్ప దేవాలయానికి వెళ్లే తూర్పుముఖద్వారం ప్రాంతంలో నిర్మిస్తున్న హరిత హోటల్ పైన హై టెన్షన్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. భవిష్యత్తులో హోటల్ గదులను పెంచితే సమస్య తీవ్రమయ్యే అవకాశాలున్నాయి. క్రింద దేవాదుల పథకంలో గోదావరి జలాలను ఎత్తిపోతల ద్వారా రామప్ప సరస్సు తోపాటు ఇతర ప్రాంతాలకు పంపించే పైపులైన్లు ఉన్నాయి. ఇప్పటికే చాలా చోట్ల పైపులైన్ లీకేజీలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. హరిత హోటల్ నిర్మాణం చేస్తున్న ప్రాంతంలో భారీ నిర్మాణాల కోసం చేపట్టే పనుల వల్ల పైపులైన్లకు ప్రమాదం పొంచి ఉందనే అభిప్రా యం వ్యక్తమవుతోంది. గతంలోనూ రామప్ప సరస్సు కట్ట ప్రాంతంలో అవసరం లేని చోట మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి లక్షల రూపాయల ను వృధా చేశారు. వాటిని ఇప్పటివరకు కూడా వినియోగిం చకపోవడం చూస్తుంటే అదే పరిస్థితి హరిత హోటళ్లకు కూడా వస్తుందని భావిస్తున్నారు. అధికారులు ముందు చూపులేని తనంతో ఇష్టారాజ్యంగా తమకు నచ్చిన చోట నిర్మాణాలు చేస్తూ పర్యాటకుల ప్రాణాలకు ముప్పు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగితే బాధ్యులెవరు ..?హరిత హోటల్ నిర్మాణ%శీ% అనంతరం పైపులైన్లు, హైటెన్షన్ వైర్లతో ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం



ఏర్పడిన తర్వాత ప్రశ్నాపత్రాల లీకేజీ తో చాలామంది ఉద్యోగాలు పొందిన ఘటనలు ఉన్నాయని అలాంటి ఉద్యోగులే ముందు చూపు లేకుండా ఇలాంటి నిర్మాణాలను చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాట కులు రామప్ప దేవాలయానికి వచ్చే సందర్భంలో హరిత హోటల్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సి ఉంది, ప్రమాదకర మైన ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టి పర్యాటకుల ప్రాణాలతో చెలగాటం ఆడడంలో ఆంతర్యం ఏమిటో అధికారులకే తెలియాలి.చిత్తశుద్ధి లేని ప్రభుత్వాలు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు తేవడంలో ముందున్నా మని చెప్పుకోవడంతోనే సరిపో యింది. ఇప్పటికే రామప్ప చుట్టూ బఫర్ జోన్ గా ప్రకటించిన ప్రాంతం లో అభివృద్ధి పనులు పూర్తికాలే దు.కామేశ్వరాలయం పునర్నిర్మా ణం చేపట్టడంతో పాటు చుట్టూ ఉన్న చిన్న ఆలయాలను పూర్తిగా అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఆ దిశగా పనులు మాత్రం జరగడం లేదు. యునెస్కో గుర్తింపు తర్వాత రామప్ప దేవాలయం అభివృద్ధిలో కొంత భాగం కేంద్ర ప్రభుత్వం మిగతా చోట్ల రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఆ దిశగా హామీలు ఇవ్వడం తప్ప ఇప్పటివరకు చేసింది ఏమీ లేదు. దీంతో రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు కూడా రద్దయ్యే ప్రమాదం ఉందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. వెంకటాపూర్ లో ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల తవ్వకాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ లబ్ధి పొందే ప్రయత్నాల్లో భాగంగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని పట్టించుకోవడంలేదని, అందులో భాగంగానే హరిత హోటల్ నిర్మాణం పనులు కూడా ప్రమాదకరమైన స్థలాల్లో చేపట్టి గుర్తింపు రద్దుకు ప్రజాప్రతినిధులు, అధికారులే బాటలు వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



## బిఆర్ఎస్ గెలుపుతో మరింత అభివృద్ధి

## ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్

## ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 18శాసనసభ ఎన్నికల్లో భాగంగా యాచారం, మంచాల మండలాలలో మండలాధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, చీరాల రమేష్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో బి ఆర్ ఎస్ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిఆర్ఎస్ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రచార వేగం పెంచారు. శనివారం జరిగిన కార్యక్రమాలలో భాగంగాఆయా గ్రామా ప్రజలు మంచిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. శనివారంనాడు యాచారం మండలంలోని గడ్డ మల్లయ్య గూడెం, గున్ గల్ గ్రామాలలో మంచి రెడ్డి రోడ్ షో నిర్వహించి మాట్లాడుతూ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. బి ఆర్ఎస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టోను గడపగడపకు ప్రజలకు వివరించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి ఏ గ్రామానికి ఎంతెంత నిధులువెచ్చించి అభివృద్ధి పరిచారో వివరిస్తూ మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా మంచాల మండలంలోని ఆగపల్లి, కాగజ్ ఘాట్, జాపాల, అస్మాపూర్, చాంద్ ఖాన్ గూడ, చెన్నారెడ్డి గూడ,బండలేమూర్,పిసీ తండా, ఆరుట్ల తదితర గ్రామాలలో పర్యటించి ఆయా గ్రామాల ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి జరిగిన,జరగబోయే అభివృద్ధి గురించి ప్రజలకు సవివరంగా వివరించారు. కాగజ్ ఘాట్ లో ఏడుకోట్ల15 లక్షల రూపాయల అభివృద్ధి జరిగిందని, ప్రభుత్వ భూమి 14 ఎకరాలు ఉందని ఇందులో 300 ప్లాట్లు చేసి పేదవారికి ఇళ్లస్థలాలు కల్పిస్తానని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే పట్టాలు అసైన్డ్, లావణ్య పట్టాలు, ఆన్లైన్ లో పేరు లేని వారికి ధరణిలో మీ పేర్ల మీద పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. భూముల విషయంలో దళిత బంధు 23 శాతం దళిత కుటుంబాలకు పదివేల కుటుంబాలకు ఎస్సీ బందు మార్చి ఏప్రిల్ లో ముఖ్యమంత్రి కల్పిస్తారని అన్నారని తెలిపారు. అదేవిధంగా మహిళలకు 3 వేల రూపాయలు, తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబంలోని ఒకమహిళకు వృద్ధులకు 5000 రూపాయల పెన్షన్, మార్చి నుండి సన్న బియ్యం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఎం కె ఆర్ ఫౌండేషన్ ద్వారా ఫాక్స్ ఖాన్ కంపెనీలో 15,000 వేల ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పిస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాగజ్ ఘాట్ సర్పంచ్ పి.ఆండాలు వెంకటేష్ వార్డ్ మెంబర్ కందుకూరి పుష్పలత నగేష్, ఎండి నవాజ్, రాజు, జాపాలకు చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుతల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సంజీవ,రామ్ రెడ్డి, సతీష్, చందు, నోముల కుమార్, అస్మా అస్మత్పూర్ సర్పంచ్ హరిప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట సత్యం, చాంద్ ఖాన్ గూడ గ్రామ శాఖ అధ్యక్షుడు గణేష్ ఆయా గ్రామాలకు చెందిన నాయకులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్ల పట్టణంలో బిజెపి గడపగడప ప్రచారం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 18ఈరోజు కోరుట్ల పట్టణం లోని బిజెపి ఇంటింటా ప్రచారంలో భాగంగా పట్టణంలోని 3 వార్డ్ 14 వ వార్డు బూత్ స్థాయి నాయకులు ప్రజలకు బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ కొరట్ల ధర్మపురి అరవింద్ ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు దాసరి రాజశేఖర్, కోట్ల ఇంచార్జ్ యాదగిరి, బాబు బిజెపి జిల్లా కార్యదర్శి పిసరి నర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సుధావేణి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పోదుగంటి శ్రీనివాస్, కోరుట్ల కేంద్ర టౌన్ ఇన్చార్జి ముల్క ఆంజనేయులు,139, 140,141,142, బూత్ అధ్యక్షులు తోట దుర్గాప్రసాద్,పోదుగంటి రవి,చింతకింది గోపాల్ నేమూరి విజయకుమార్,బిజెపి కార్యకర్తలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బీజేపీలో చేరిన మోకిల బిఆర్ఎస్ నాయకులు

శంకర్‌పల్లి: నవంబర్ 18: (వార్త మిర్రర న్యూస్):శంకర్‌పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రాములు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మోకిల బిఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షుడు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ల్యాగల ఎల్లేష్ బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ రత్నం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శేఖర్, మహేందర్, రాజేందర్, ఆశీర్వాదం, రమేష్, శేఖర్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, రాజచంద్ర, కృష్ణ, హరినాథ్, శ్రీకాంత్, హర్ష నాయక్, క్రిష్ణ పాల్గొన్నారు.




## ఓట్లకు ఉచితాల గాలం

(శంకర్‌పల్లి: నవంబర్ 18: ( వార్త మిర్రర్ న్యూస్):అన్నీ ఉచిత పథకాలు చెడ్డవి కాదు, అలాగని అన్నీ మంచివి కాదు, రండి ఉచిత పథకాలని అర్థం చేసుకుందాం... ఈ దేశం, రాష్ట్రం గుప్పెడు రాజకీయ నాయకులది కాదు,130 కోట్ల సామాన్య ప్రజలది.దేశం ఆర్థికంగా బాగున్నప్పుడే మనమంతా బాగుంటాం.ఆర్థిక క్రమశిక్షణ లేక దివాళా తీసిన వేనెజులా, జింబాబ్వే, శ్రీలంక లాంటి దేశాల్లో రాజకీయ నాయకులు బాగానే ఉన్నారు, రోడ్డున పడ్డది ప్రజలు మాత్రమే.ఉచిత పథకాలు ఇచ్చినన్ని రోజులు జేజేలు కొట్టారు.దేశం దివాళా తీసాక గగ్గోలు పెడుతున్నారుఓట్ల ఉచితాలతో.. ఏదేశమూ బాగుపడలేదు ఎన్నికల్లో గెలుపే ముఖ్యమని భావించి అధిక భాగం వివిధ ప్రజాకర్షక పథకాల మీద ఖర్చు చేయటమే గొప్ప పరిపాలన, గొప్ప మేధస్సు అవుతుందా?ఇలాంటి ఉచిత పంపిణీ పథకాల వలన ఏ దేశం గానీ, ప్రాంతం గానీ అభివృద్ధి చెందిన దాఖలాలు ఉన్నాయా?ఇక్కడ కేవలం పాలించే వారిని మాత్రమే తప్పు పట్టలేము.ఏ రాజకీయ పార్టీ అయినా, నాయకుడు అయినా అధికారంలో ఉండటానికి ఆ అధికారాన్ని కాపాడుకోవటానికే ప్రయత్నిస్తారు.దానికి సులువైన మార్గాన్ని ఎంచుకుంటారు.ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు తాత్కాలిక లాభాలను కలిగించే పథకాలకే అధికంగా ఆకర్షితులవుతున్నారు.అవే ఎన్నికలలో గెలుపుకు కీలక పాత్ర పోషిస్తున్నాయి.దీనినే పాలకులు వంట పట్టించుకున్నారు.ఇంకా నిరాశను కలిగించే అంశం ఏమిటంటే క్రమంగా అన్ని రాష్ట్రాలు, అందరు నాయకులు వీటి వైపే మొగ్గు చూపుతుండటం భవిష్యత్ పై ఆందోళన కలిగిస్తుంది. అభివృద్ధి లేని సంక్షేమం అనర్థం ప్రజలలో అధిక భాగం కనీస అవగాహన కలిగి ఉన్నవారే, పథకాలకు పంచే డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి అని అర్థం చేసుకోగలిగిన వారే.. అయినా కూడా ఉచిత పథకాలు ప్రకటించిన నాయకులు, పార్టీలకే ఆకర్షితులవుతున్నారు.కానీ నిజానిజాలు తెలుసుకొని విశ్లేషించుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుని పై ఉంది.ఒకసారి అభివృద్ధి చెందిన పశ్చిమ దేశాలని గమనించినా, ఆసియా ఖండంలో వెనుకబడిన దేశాలుగా ఉండి, ప్రస్తుతం అభివృద్ధి చెందిన చైనా, జపాన్ వంటి దేశాలు చిన్న పాటి సింగపూర్, తైవాన్ లాంటి దేశాలు తమ ఆదాయంలో అధిక భాగం మౌలికవసతులు, అన్ని రంగాలలో సాంకేతికత, రవాణా, పరిశ్రమల స్థాపన, నైపుణ్యాల పెంపు వంటి దీర్ఘకాలిక అభివృద్ధి కి అవసరమైనరంగాలపై వ్యయం చేసి అభివృద్ధిని సాధిస్తున్నాయి. నష్టపోయేది ప్రజలేఅలా అని సంక్షేమ పథకాలను వ్యతిరేకించాలని కాదు, బలహీన వర్గాల వారికి చేయూత అందించవలసిన అవసరం తప్పకుండా ఉంది.కానీ అది కూడా పరిమితులకు లోబడి ఉండాలి.ప్రణాళికేతర వ్యయాలు పెరగటం ఆర్థిక వ్యవస్థ కి మంచిది కాదు.ఖర్చుపెట్టే ప్రతి రూపాయికి భవిష్యత్లో అధిక లాభం చేకూరే విధంగా, ఆదాయం పెరిగే విధంగా ప్రభుత్వాల ఆర్థిక విధానం ఉండాలి.ప్రజలు కూడా అందరూ ఓటింగ్లో పాల్గొని తాయిలాలకు, తాత్కాలిక పథకాలకు కాకుండా నిజమైన అభివృద్ధికే తాము ఓటేస్తామన్న విషయాన్ని స్పష్టం చేసినపుడే ఆర్థిక వ్యవస్థ కి మరింత నష్టం జరగకుండా ఆపే అవకాశం ఉంది.లేదంటే ఎన్నికలు ఓట్లే కేంద్రంగా వ్యవస్థలన్నీ పని చేస్తాయి.దీనివల్ల చివరికి నష్టపోయేది ప్రజలు మాత్రమే. ఓట్ల పంటకు అప్పులు నిరక్షరాస్యులు, పేదలు, గ్రామీణ ప్రాంతాల వారు అధిక శాతం ఓటింగ్ లో పాల్గొనటం వలన మొత్తం ఓట్లలో 30 నుంచి 45 శాతం ఓట్లు పొందిన వారు విజయం సాధిస్తున్నారు.ప్రతి నాయకుడు కూడా ఓటింగ్ కు అధికంగా వచ్చే వర్గాలను మాత్రం ఆకట్టుకుని, పథకాలు ప్రకటించి మచ్చిక చేసుకుంటే విజయం సాధించవచ్చనే వ్యూహాన్ని అనుసరిస్తున్నారు.సాధారణంగా ఆర్థిక వ్యవస్థకి మేలు చేయని ఇలాంటి పథకాలను వ్యతిరేకిస్తే ప్రజలలో సంక్షేమాన్ని వద్దంటున్నారు అన్న చెడ్డపేరు ఆపాదిస్తారని భయపడి ఇతర నాయకులు, మేధావులు కూడా ఈ విషయాలను బహిరంగంగా తెలపలేకపోతున్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రస్తుత రాబడిలో అధిక భాగం వీటిపై ఖర్చు చేయడమే కాకుండా, అప్పులు చేయడంతో పాటు, పరిమిత వనరులైన ఆస్తులు అమ్మకం చేసి మరీ వీటికి కేటాయించి భవిష్యత్ తరాలకు కూడా నష్టాన్ని కలుగచేస్తున్నారు.





## ఏజెన్సీ పల్లెల్లో ప్రచారంలో దూసుకుపోతున్న హస్తం

### చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

### రాహుల్ గాంధీ రోడ్ షో తో...కాంగ్రెస్ పార్టీలో ఫుల్ జోష్

భద్రాద్రి కొత్తగూడెం, వార్త మిర్రర్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి నేత రాహుల్ గాంధీ రోడ్ షో జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపింది. తెలంగాణా రాష్ట్ర%శీ%లో ఈ నెల 30 న జరగనున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరు పట్టణంలో రోడ్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. జిల్లాకు ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన రాహుల్ గాంధీకి జిల్లాలోని కాంగ్రెస్ నాయకత్వం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతోంది అని ధీమా వ్యక్తంచేశారు. అదే జోష్ తో జిల్లాలోని ఏజన్సీ ప్రాంతమైన చర్ల మండలంలోని పల్లెల్లో కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు.చర్ల మండలంలోని రాళ్లగూడెం వద్దనుండి వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి,టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గా ప్రసాద్,జెడ్పీటీసీ సభ్యురాలు ఇర్ప శాంత, నాయకులు చీమల మర్రి మురళి, పరుచూరి రవి కుమార్,దేవభక్తుని రామకృష్ణ ల ఆధ్వర్యంలో జోష్ గా ప్రచారం నిర్వహించారు.వచ్చే ఎన్నికల్లో హస్తం హవా కొనసాగాలని...రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనకు ఫులుస్టాప్ పెట్టాలని ఎమ్మెల్యే పొదెం వీరయ్య కోరారు.భద్రాచలం నియోజకవర్గ ప్రజలు గత ఎన్నికల్లో ఆదరించి గెలిపించారని... ఈసారి కూడా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ,కేంద్రంలో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.మండలంలోని జరిగిన ప్రచార కార్యక్రమంలో మడకం పద్మ, బండారు రామకృష్ణ, చీమకుర్తి వీరభద్రం,జవ్వాది రవి, మేడిచర్ల వీర కుమార్,గాలి గోపి,గుండేపూడి భాస్కర్ రావు,విజయ్ నాయుడు,బండి వేణు,తోటమళ్ళ వరప్రసాద్,బైరెడ్డి జగదీష్,సుందరి సురేశ్, పటేల్ వెంకటేశ్వర్లు,సీపీఐ నాయకులు అడ్డగర్ల తాతాజీ,కల్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులు యువతకు ఉపాధి

### కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

### ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీమ్ భరత్

### కాంగ్రెస్ కు ఓటు వేసి తెలంగాణ

### ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందాం

శంకర్‌పల్లి: నవంబర్ 18: ( వార్త మిర్రర్ న్యూస్): నిరుద్యోగులు, యువతకు ఉపాధి కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీమ్ భరత్ అన్నారు. శనివారం శంకర్‌పల్లి మండల పరిధిలోని శేరిగూడ, కొండకల్, కొండకల్ తండ, మోకిల తండ, మోకిల, పిల్లిగుండ్ల, గోపులారం, మహారాజ్ పేట్, దొంతాన్ పల్లి, పొన్నగుట్ట తండ, ఇరుకుటతండా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి చేవెళ్ల గడ్డమీద కాంగ్రెస్ జెండా ను ఎగరేద్దామని, కాంగ్రెస్ గెలవగానే ప్రతీ ఇంటి ఇంటికి 6 గ్యారంటీ కార్డలను అందజేస్తాం అని అన్నారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ప్రతి నెలా 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందించనున్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ప్రయాణం ఉచితం కానుంది. ఇక అన్నింటికంటే ముఖ్యంగా గ్యాస్ సిలెండర్ ధర 500 రూపాయలకి ఇవ్వనుంది. చేయూత పథకంలో భాగంగా నెలకు 4000 రూపాయల పెన్షన్, 10 లక్షల వరకూ రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా అమలు చేయనున్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకూ విద్యుత్ ఉచితంగా అందించనుంది ప్రభుత్వం. యువ వికాసంలో భాగంగా విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్యా భరోసా కార్డు అందించనున్నారు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ నిర్మాణముంటుంది. ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా ఇళ్లు లేనివారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి 5 లక్షల రూపాయలు సహాయం అందించనున్నారు.ఉద్యమకారుల కుటుంబాలకు 250. చదరపు గజాల స్థలం కేటాయించనున్నారు. రైతు భరోసాలో భాగంగా రైతులు, కౌలు రైతులకు ఏటా 15000 రూపాయలు ఆర్థిక సహాయం ఉంటుంది. వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12000 ఆర్థిక సహాయం అందుతుంది. వరి పంటకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ లభిస్తుంది. కనివిని ఎరగని విధంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారనిఅన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చి గత పదేళ్లుగా బాధలు అనుభవిస్తున్నారని, కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వారి ఆశలు నెరవేరేలా కాంగ్రెస్ పార్టీ చేవెళ్లఅసెంబ్లీలో విజయ డంకా మోగిస్తుందని అన్నారు. నియోజక వర్గంలో పాలకుల దోపిడీ దౌర్జన్యాల నుండి విముక్తి కల్పిస్తామని అన్నారు. గత పది ఏళ్లుగా ఒకే కుటుంబం ప్రజలనుపాలిస్తూ ప్రజలను నానాఇబ్బందులకు గురి చేశారని భీమ్ భరత్ అన్నారు. పాలకులు ఎన్నోఇబ్బందులకు గురిచేసినప్పటికీ అన్ని వర్గాలు ఎంతో సంయమనంతో బిఆర్ఎస్ ఓటమి కోసం ఎదురుచూస్తున్నారని, ఇప్పుడు ఈ ద్రోహుల భరతం పడతామంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. నూటికి నూరుశాతం కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందనిఅన్నారు. ఈ సభకు హాజరైన వేలాదిమంది ఆశీస్సులతో తానుగెలవబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఈద్రోహులకు అప్పజెప్పితే రాచి రంపన పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింపుల సత్యనారాయణ రెడ్డి, ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కొండకల్ గ్రామ సర్పంచ్ లావణ్య కాశీనాథ్ గౌడ్, ఎజాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కాటేపల్లి వద్ద చౌళ్ళ రామారం వాసికి గాయాలు



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 18 : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కాటేపల్లి వద్ద మోత్కూర్ మండలం చౌళ్ళరామారం గ్రామానికి చెందిన తోట రాములు కింద పడి గాయపడ్డారు అని ప్రత్యక్ష సాక్షుల సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## బిజెపి దేశానికి ప్రమాదకరం

## సెక్యులరిజం కాపాడటమే సిపిఎం లక్ష్యం

### మాజీ ఎంపి విజయన్ రాఘవన్

మిర్యాలగూడ, నవంబర్ 18:-( వార్త మిర్రర్ ) బిజెపి దేశానికి ప్రమాదకరంగా మారిందని అలాంటి పార్టీని గద్దె దిగిచాల్సిన అవసరం ఉందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎంపీ విజయన్ రాఘవన్ పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గెలుపు కోరుతూ శనివారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్, మండలంలోని గూడూరు, లక్ష్మీపురం గ్రామాలలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. మతోన్మాద బిజెపి పార్టీ దేశంలో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తుందని ఆరోపించారు. దేవుళ్లపై ఇచ్చిన శ్రద్ధ పేద ప్రజల అభివృద్ధి పట్ల ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి దేశ సంపదను ఆదాని అంబానీలకు అప్పచెప్పుతూ సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితిలోకి తీసుకొచ్చారని వాపోయారు. మోడీ అధికారంలోకి వచ్చాకనే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని పేద ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ పేద ప్రజలు పక్షాన కాకుండా కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగం చేస్తున్నాడని విమర్శించారు. రాజ్యాంగాన్ని మారుస్తూ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు కుట్రలు పన్నారని ప్రజలు ఇప్పటికైనా మేలుకోకపోతే దేశానికి ప్రమాదం ఏర్పడుతుందని చెప్పారు. మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు చైతన్యవంతులు కావాలని వచ్చే ఎన్నికల్లో మోడీని ఓడించి గద్దె దింపాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల పక్షాన పేద వర్గాల అభివృద్ధి కోసం జూలకంటి రంగారెడ్డి రాజీలేని పోరాటాలు చేస్తున్నారని చెప్పారు. రంగారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించినట్లయితే అన్ని వర్గాల ప్రజల సమస్యలపై చట్టసభలో ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తారని చెప్పారు. ప్రజల నాయకుడు రంగారెడ్డిని గెలిపించి చట్టసభలకు పంపించాలని కోరారు. డబ్బు బలంతో వచ్చే కాంగ్రెస్ వీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులు డబ్బు ఉందని అహంకారంతో ఉన్నారని డబ్బు మధ్యాన్ని పంచి గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. అలాంటి వారిని గెలిపిస్తే అసెంబ్లీలో చివరి బెంచ్ లో కూర్చుంటారని ప్రజా సమస్యలు పరిష్కారం కావాలని తెలిపారు. అదే తనను గెలిపిస్తే ముందు బెంచిలో కూర్చుని ప్రజా సమస్యలను పరిష్కారం కోసం పోరాటం చేస్తామని చెప్పారు.. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, రమ, ఎంవి రమణ, డబ్బికార్ మల్లేష్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశురాములు, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజాద్, వదూద్ పాల్గొన్నారు.



## వీరపట్నంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మర ప్రచారం

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 18గత 25 ఏళ్ల నుండి కాంగ్రెస్, బీఆరెస్ పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని ప్రజలు ప్రత్యమ్యాయం ( కొత్తదనం) కోరుకుంటున్నారని ఆదిబట్ల మునిసిపాలిటి పరిధిలో జరిగిన బిజెపి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నోముల దయానంద్ గౌడ్ తెలిపారు. రైతులు, యువత ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కేసీఆర్ కు దున్నపోతు మీద వానపడ్డట్టే ఉందని, ఇంతమంది ప్రజల్ని పొట్టన బెట్టుకున్న బీఆర్ ఎస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే మన కళ్ళు మనమే పొడుచుకున్నట్లవుతుందని, మన పిల్లల భవిష్యత్ కోసం, విద్యకోసం, ఉద్యోగాల కోసం బిజెపికి ఓటువేసి గెలిపించాలని నోముల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బొంగళూర్ క్రాస్ రోడ్, బొంగళూర్ విలేజ్, ఆదిబట్ల, పటేల్ గూడ, సాహెబ్ గూడ, కొంగర కలాన్, మంగళపల్లి, మలిశెట్టి గూడ, రాందాస్ పల్లి గ్రామాల్లో యాత్ర పెద్ద ఎత్తున సాగింది.ఈ కార్యక్రమంలో బిజెపి వనపర్తి జిల్లా ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్టరేటరీ అర్జున్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు దరావత్ శ్రీనివాస్ నాయక్, ఆదిబట్ల మునిసిపాలిటీ బిజెపి అధ్యక్షులు వీరాస్వామి గౌడ్, నారాయణ యాదవ్, లక్ష్మీపతి, అశోక్ గౌడ్, ప్రశాంత్, జూకంటి శ్రీరాములు, ఆదిమూలం మహేష్ చారి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అరవింద్ అన్న గెలుపే ద్యేయం బీజేపీ ఇంటింటికి ప్రచారం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 18.అందరివాడు అరవింద్ అన్నను గెలిపించుకుందాం భూత్ అధ్యక్షురాలు మాడవేణి స్వప్న నరేష్ పిలుపు అరవింద్ అన్న గేల్పుజిప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వాటిని పరిష్కరించడానికి ప్రజలలో మమేకమై ప్రజాసేవకే అంకితం అవుతున్న అందరివాడు నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ ను భారీ మెజారిటీతో కోరుట్ల ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని మాడవేణి స్వప్న నరేష్ పిలుపునిచ్చారు. శనివారం కోరుట్ల పట్టణంలోని 22వార్డులో బూత్ అధ్యక్షురాలు మాడవేణి స్వప్న కౌన్సిలర్ నరేష్ ఆధ్వర్యంలో 157, 158, 159 బూతులలో గడపగడపకు మహిళలు యువకులతో కలిసి అరవిందన్న గెలుపుకు అందరూ తమ వంతుగా బిజెపి పై ఓటు వేసి గెలిపించాలని దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి చేసిన అభివృద్ధి గురించి వివరించామన్నరు. ఈ సందర్భంగా స్వప్న నరేష్ మాట్లాడుతూ ఉచితలకు అలవాటు పడకూడదని అవి రాష్ట్రంతో పాటు దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి తీవ్ర పరిణామాలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ప్రజలకు కావాల్సింది కేవలం విద్యా వైద్యం విద్యార్థులకు ఉద్యోగాలు ఇట్టి హామీలు భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఎలాంటి స్వార్థం, స్కాములు లేకుండా పాలించే నాయకులు కేవలం భారతీయ జనతా పార్టీలోనే ఉంటారని దేశం రాష్ట్రం పట్టణాలు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కేవలం డబల్ ఇంజన్ సర్కారు తోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు టీవీ శేఖర్, పిసరి నర్సయ్య నియోజకవర్గ బాధ్యులు యాదగిరి బాబు, బిజెపి నాయకులు మహిళ నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొని భారతీయ జనతా పార్టీకి ఓటు వేస్తామని తెలిపినట్లు మాడ వేణి స్వప్న నరేష్ పేర్కొన్నారు.



## కాంగ్రెస్ మానిఫెస్టో తో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం

### - సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 18... కాంగ్రెస్ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు సమన్యాయం లభిస్తుంది అని సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం లోని తార్నాక డివిజన్ లో లాలపేట, వినోబా నగర్, పెద్ద నాలా, క్లాత్ మార్కెట్, బొడ్రాయి,గణేష్ నగర్, స్టేడియం ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను ప్రజలు స్వాగతిస్తున్నారు అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ తేదీలతో సహా ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కిందని తెలిపారు. బీ ఆర్ ఎస్ పార్టీ తన మనిఫెస్టోలో పొందుపరిచిన ఏ ఒక్కటి అమలు చేయలేదని మండి పడ్డారు.గత తొమ్మిది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు మేనిఫెస్టోలో అవకాశం లభించిందని , సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని, ఈ సారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి సేవ చేసుకునే భాగ్యం ను ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి,ఎన్ఎస్ యూ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదం సృజన్, అనిల్, అభిషేక్, రవి, అమర్నాథ్, బ్రహ్మాజీ, గణేష్, వహీద్, షకీల్, వెన్ను నర్సింగ్, గంటా రాజు సాగర్, జయరాజు, గుంటి కృష్ణ, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.




## రాయికల్ మండలంలో బిఆర్ఎస్

## కాంగ్రెస్ ల నుండి బిజెపి లోకి భారీగా చేరికలు

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన

### బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 18రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీ నుండి మహిళలు , యువకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేవైఎం అధ్యక్షులు మధు, కెటిఎమ్ రవి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు, కిషన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మంగళారపు లక్ష్మీనారాయణ, పి ఎస్ సి చైర్మన్ ఏనుగుల ముత్యం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, రచ్చన్, సాయిరాజ్, గంగాధర్, కొల్లూరి మహేష్, విజయ్, శీను, ప్రవీణ్, రాకేష్, మల్లేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి దుర్గ



భద్రాద్రి కొత్తగూడెం, వార్త మిర్రర్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.పినపాక మండలం అనంతారం గ్రామం లో ప్రచారం లో భాగంగా శనివారం కరకగూడెం, అనంతారం గ్రామం లో ఇంటింట తిరుగుతూ తను నిరుపేద గిరిజన కుటుంబం నుండి వచ్చానని.. రోడ్ రోలర్ గుర్తును చూపిస్తూ అమూల్యమైన ఓటు తనకి వేసి గెలిపించాలని కోరారు..అనంతారం గ్రామం పూర్తి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నప్పటికీ ఇక్కడి గిరిజన ప్రజలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని అధికార పార్టీ బిఆర్ఎస్, ప్రతి పక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు ఏ ఒక్కరూ కూడా అభివృద్ధి చేయలేదని ఆమె విమర్శించారు.తనని గెలిపించి ఒక్కసారి అసెంబ్లీకి పంపించమని.. ఉచితంగా విద్య వైద్యంతో పాటు , నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పెట్టుకున్నానన్నారు. ఈ సందర్భంగా అనంతారం గ్రామ నివాసి అత్తే దినేష్ స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గ ప్రచార ఖర్చుల కోసం అంటూ రూ, 2000 రూపాయలు విరాళంగా అందజేశారని తెలిపారు. ఇక్కడ నుంచి పై చదువులు చదువుకోవాలని అందుబాటులో ఇంటర్ కాలేజీ లేదని నన్ను గెలిపిస్తే కరకగూడెం మండల కేంద్రం లో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు..



## రహీంఖాన్ పేట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ

## ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి

### సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుకు ఓటువేయమని గడపగడపకు ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 18 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం రహీంఖాన్ పేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు రహీంఖాన్ పేట బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల్ నాయకులు కోరే బిక్షపతి, పాల్గొని మాట్లాడుతూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మంత్రిగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సుదగాని లింగం , బి ఆర్ ఎస్ మండల పార్టీ కార్యదర్శి మల్లెల పర్వతాలు, బి ఆర్ ఎస్ యూత్ నియోజకవర్గ కార్యదర్శి బండి నరేష్, ఆవుల మల్లయ్య, దుంప పరుశురాములు, కర్రీ ఐలయ్య, దుంప యాదగిరి, సోము కోటయ్య, కప్పే వెంకన్న, యముడాల ఆంజనేయులు, వలందాస్ మధు, గురుకు యాదగిరి, తాళ్లపల్లి సాయి, కోటిలింగం ప్రభాకర్ రెడ్డి, బూడిద లింగం, బూడిద కుమార్, బూడిద ఎల్లయ్య, ఆంజనేయులు, కర్రి నరసయ్య, గంజి రాములు, జిట్ట సాయి, పల్లపు వెంకన్న, దుంప రవి తదితరులు పాల్గొన్నారు.



## బీర్ల ఐలయ్య గెలుపుకోసం రంగంలోకి మోత్కుపల్లి నర్సింహులులి

## "బీర్ల ఐలయ్యను గెలిపించి అలేరును అభివృద్ధి చేసుకుందాం-మోత్కుపల్లి నర్సింహులు"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 18 : యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపుకోసం మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు రాక తో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మిత్రపక్షాల నాయకులు కలసి మోత్కుపల్లి నర్సింహులుని ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మొదటగా మీడియా సమావేశం నిర్వహించారు.ఆ తర్వాత నాయకులు,కార్యకర్తల తో సమావేశయ్యారు.ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి సీఎం కావడం ఖాయమన్నారు మాజీ మంత్రి కాంగ్రెస్ నేత మోత్కుపల్లి నర్సింహులు.ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యకు ప్రజలంతా ఓటు వేసి గెలిపించాలని కోరారు...గ్రూప్స్ పరీక్షల నిర్వహణలో బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ విఫలమయ్యారని ఆరోపించారు... నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేని బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల ఓడించాలని పిలుపునిచ్చారు... తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని ప్రజలకు పిలుపునిచ్చారు... పథకాల పేరుతో సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించాడు..ఆలేరులో అభివృద్ధి కావాలంటే బీర్ల ఐలయ్య కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



## పల్లవి మోడల్ స్కూల్లో ఘనంగా 8వ వార్షికోత్సవ వేడుకలు

## వేడుకల్లో ఆడి పాడిన విద్యార్థులు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ నవంబర్ 18... పల్లవి మోడల్ స్కూల్ 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జునన్– ఈ యాత్ర ఎక్స్ పిడిషన్ టువార్డ్స్ ఎంటర్టైన్మెంట్ అండ్ సమర్పన్ పేరుతో వైవిధ్యభరితమైన కార్యక్రమాన్ని స్కూల్ ప్రిన్సిపాల్ సునీర్ నాగి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, పల్లవి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఛైర్మన్ మల్కా కొమరయ్య, సీఓఓ మల్కా యశస్వి, డైరెక్టర్ డాక్టర్ సుధ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా కిశోరి ధాత్రక్, అనురాధారెడ్డి, కల్పనా రమేశ్ హాజరై అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు.ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు తమ శక్తియుక్త ప్రదర్శనల ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జాతీయ, అంతర్జాతీయంగా వివిధ ప్రాంతాల వారు వివిధ సంస్కృతులు, సంప్రదాయాలను ప్రదర్శించారు. ప్రకాశవంతమైన వేషధారణలు, అందమైన వాతావరణం, ఉరుములు మెరుపులు మెరిపించే ప్రదర్శనలు వీక్షకులను ఆకర్షించాయి. రెండో రోజు వేడుకలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. సమర్పన్ అనే ఇతివృత్తం సర్వశక్తిమంతుడి పట్ల మనం ఏ రూపంలో ఉండాలనుకుంటున్నామో నిజమైన శరణాగతి మార్గాన్ని తెలియజేసింది. పరమాత్మ పట్ల మన సమర్పణ మన ప్రేమ, ఆప్యాయత, భక్తి శ్రద్ధ, త్యాగంతో ఉంటుందని విద్యార్థులు ఈ కార్యక్రమంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులు సునీర్ నాగి, వైస్ ప్రిన్సిపాల్, విద్యారావు మార్గదర్శకత్వంలో ఇతర సిబ్బంది, కో–ఆర్డినేటర్లు ఈ వేడుకను విజయవంతం చేశారు.



## ఏబీవిపీ ఆధ్వర్యంలో ఘనంగా స్త్రీ శక్తి దివస్ వేడుకలు

దేవరకొండ నవంబర్ 18 వార్త మిర్రర్ :ఏబీవిపి దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకొని దేవరకొండ లోని పలు కళాశాలలో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా సంఘటన మంత్రి సామల అఖిల్ రెడ్డి పాల్గొని వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మి భాయి వీరత్వం ప్రతి మహిళా ఆదర్శంగా తీసుకోవాలని, మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని ,ఈ దేశం మాతృ దేశమని వీరోచిత పోరాటం చేసి, తెల్ల దొరలనే వనికించిన వీరవనిత ఝాన్సీ లక్ష్మీ బాయి అని కొనియాడారు. భారతీయ సంప్రదాయాలు మనం అందరం కాపాడాలని ఆమెను మనమంతా ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సంగటితం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపీచంద్, నగర కార్యదర్శి లింగాల రాకేష్, జాయింట్ సెక్రెటరీ అంకురి శ్రీకాంత్, యలమల హేమ సుందర్, వైస్ ప్రెసిడెంట్ అంకురి శ్రావ్య , కటికట్ల ఈశ్వర్, నగర గర్ల్స్ ఇంచార్జ్ కావ్య ,అంకిత,కావేరి,అంకిత,అక్షిత, పవిత్ర, శివాని తదితరులు పాల్గొన్నారు



## రాజేష్ వైష్ణవ్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ రోడ్ షోకు తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 18... లాలాపేట్ వినోభానగర్ నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ యూత్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్ వైశ్నవ్, స్థానిక నాయకురాలు బంగారి చంద్రకళ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లో నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్ షోకు భారి ఎత్తున తరలివెళ్లారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఆయన కుమారుడు త్రినేత్ర గౌడ్ ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వెళ్లారు.



## శ్రీ రామేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 18.కోరుట్ల కాల్వ గడ్డ కూడలిలోని శ్రీ రామేశ్వర ఆలయ ప్రాంగణంలో కార్తీక మాస దీపోత్సవం భాగంగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయంకాల దీపక్ జ్యోతులను వెలిగించారు. అందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు ఇట్టి ఆలయ అర్చకులు శ్రీ పాలేపు రాజేశ్వర శర్మ పాల్గొన్నారు.



## దేవరకొండ ప్రజల కోసం ప్రశ్నిస్తా ఓడితే అసెంబ్లీ బయట ఉద్యమిస్తా

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి దేవరకొండ రూపురేఖలే మారుస్తా

## బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వెంకటేష్ చౌహాన్

డిండి నవంబర్ 18 వార్త మిర్రర్ :ఎన్నికల ప్రచారంలో భాగంగా బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూడవత్ వెంకటేష్ చౌహన్ డిండి మండలంలో నిజాం నగర్, కందుకూరు, బొలనపల్లి, నెమలిపూర్ లో ప్రచారం నిర్వహించి బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వెంకటేష్ చౌహన్ మాట్లాడుతూ చదువుకున్న బిడ్డగా పేదింటి బిడ్డగా పేదల కష్టాలు తెలిసిన బిడ్డగా గిరిజన హక్కుల కోసం ఉద్యమించిన బిడ్డగా తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం గడిపినటువంటి బిడ్డగా నిరుద్యోగ యువత కోసం ఉద్యమించిన బిడ్డగా దేవరకొండను ప్రగతి పదంలో నడిపించుటకై నీ ముందుకు వచ్చాను. కాబట్టి ఒక్కసారి బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే దేవరకొండలో పరిశ్రమ స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తానని, గిరిజనులపై దాడులు జరగకుండా పరిష్కరిస్తానని, బహుజనుల కోసం మహిళల కోసం నిరుద్యోగుల కోసం అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రజలకు హామీ ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బాంసెప్ అధ్యక్షులు ఏకుల రాజారావు, నియోజకవర్గం అధ్యక్షులు వారాల ఆంజనేయులు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర యాదయ్య, ఉపాధ్యక్షులు దున్న బాలకృష్ణ, ఎన్నికల కన్వీనర్ కామేపల్లి సైదులు, సాంస్కృతిక సారథి కామేపల్లి శంకర్ మహరాజ్, నియోజకవర్గ మహిళా కన్వీనర్లు సహని లలిత, చేరికల కమిటీ చైర్మన్ కొండ్రపల్లి రమేష్, మీడియా %ఢ% కమ్యూనికేషన్ ఇంచార్జ్ వింజమూరి శేఖర్, మల్లేపల్లి మండల అధ్యక్షులు కూర శ్రీకాంత్,దేవరకొండ మండల అధ్యక్షులు గొట్టే శ్రీరాములు, చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య బీ.వీ.ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ భరత్ కో–కన్వీనర్ పోలే బాలకృష్ణ, దేవరకొండ కన్వీనర్ కుక్కముడి మురళి, నేరేడుకొమ్ము కన్వీనర్ మధు, ప్రశాంత్, డిండి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ జుట్టు సతీష్, సోషల్ మీడియా ఇంచార్జి చరణ్ తేజ్, ప్రజా గాయకుడు జగన్, సీనియర్ నాయకులు, మల్లేష్ బరుపటి శ్రీకాంత్, అశోక్, మురళి, నితిన్, అజయ్ రెడ్డి, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ లో బిజెపి అభ్యర్థి మేకల సారంగపాణి గెలుపు కోసం కృషి చేస్తాం ....బండ కార్తీక చంద్రారెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 18... అధిష్టానం ఆదేశాల మేరకు సికింద్రాబాద్ అభ్యర్థి మేకల సారంగపాణి గెలుపు కోసం తనతో పాటు తన వెంట ఉన్న నాయకులు కార్యకర్తలు కృషి చేస్తారని మాజీ మేయర్, బిజెపి నాయకురాలు బండ కార్తీక చంద్రారెడ్డి పేర్కొన్నారు. అవినీతి బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి తెలంగాణ ప్రజలసంక్షేమం కోసం బిజేపి ప్రభుత్వాన్ని తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం తార్నాకలోని కార్తీకరెడ్డి నివాసంలో బిజేపి అభ్యర్థి మేకల సారంగపాణితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అడ్డగుట్టను, బౌద్దనగరు దత్తత తీసుకున్న సీఎం కేసిఆర్ వాటి అభివృద్ధిని విస్మరించారనీ అన్నారు. ఈ సారి ఎన్నికల్లో బీఆర్ఎస్ కు తగిన బుద్దిచెప్పాలనీ ప్రజలకు పిలుపునిచ్చారు. కేసిఆర్, కేటిఆర్ మాటలు ప్రజలు నమ్మేరోజులు పోయానని అన్నారు.సికింద్రాబాద్ గడ్డపై బిజేపి జెండా ఎగురుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి మేఘనా కార్తీక రెడ్డి, బండ చంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో నేతలు నాగేశ్వర్ రెడ్డి, వీరన్న, కన కట్ల హరి,పోచయ్యయాదవ్,సుబ్బా రావు, చరణ్ తదితరులున్నారు.




## భువనగిరి పట్టణ కేంద్రంలో పెద్ద పెద్ద కటౌట్ లతో ప్రజలను ఆకట్టుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ నేతలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ భారీ కటౌట్ ల ఓటర్లని ఆకట్టుకుంటున్నారు.! ప్రతి సెంటర్ "చౌరస్తాలో" ఓటర్లని ఆకట్టుకునేలా బిఆర్ఎస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసుకున్నారు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తూ.! గ్రామీణ ప్రజలను ఆకట్టుకుని పట్టణ ప్రాంతం ప్రజలని భారీ కటౌట్లతో పట్టణ ప్రజలను ఆకట్టుకుంటున్నారు భువనగిరి నియోజకవర్గం లో గ్రామాలలో ఇటు పట్టణ కేంద్రాలలో భారీ ప్రచారానికి తెర లేపారు బిఆర్ఎస్ నాయకులు పైళ్ళ శేఖర్ రెడ్డి "హైట్రిక్" విజయానికి రాజీ పడకుండా భువనగిరి నియోజకవర్గం లో ప్రచారం నిర్వహిస్తున్నారు బిఆర్ఎస్ శ్రేణులు



## పట్నంలో ప్రచారం జోరు పెంచిన కాంగ్రెస్ ? ఆరు గ్యారెంటీలపై స్పెషల్ ఫోకస్

### తెలంగాణలో కుటుంబ పాలన అంతం కావాలి... పేద ప్రజలు బాగుపడాలి

### తెలంగాణలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీయే

### ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

### ప్రకటించిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తాం

ఇబ్రహీంపట్నం మండలం లో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మల్రెడ్డి రంగారెడ్డి

వార్త మిర్రర్, ఇబ్రహింపట్నం ప్రతినిధి నవంబర్18పేదల కష్టాలు తీర్చేందుకే కాంగ్రెస్ పార్టీ పుట్టిందనీ మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం మండలంలోని చౌదర్ పల్లి, ధర్మన్నగూడ,చింతుల్ల ,పెతుల్ల, ఎలిమినేడు, చర్ల పటేల్ గూడా, కర్ణ గూడ,తూర్కగుడ గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ నేతలతో కలిసి శనివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఇప్పుడు ఉందని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ తెలంగాణ ప్రజల కష్టాలు చూసి కంటతడి పెట్టిందన్నారు.తెలంగాణలో కుటుంబ పాలనను అంతం చేయడమేకాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలోని పేదలు బతకాలంటే ఇందిరమ్మ రాజ్యమే రావాలని అన్నారు. కేంద్రంలో, తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ నేనని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 హామీలను అమరచడంలో కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు . పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 108 సేవలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్, వృద్ధాప్య పెన్షన్, వితంతువు పెన్షన్, రైతులకు రుణమాఫీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకున్నారని ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పథకాలనే కాపీ కొట్టి తనవిగా ప్రచారం చేస్తుందని దుయ్యబట్టారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, పేదలకు ఇళ్ల స్థలాలు, ఏకకాలంలో రుణమాఫీ వంటి హామీలు ఎన్నో ఇచ్చి సీఎం కేసీఆర్ మర్చిపోయారని అన్నారు. సోనియా గాంధీ 6 గ్యారెంటీ పథకాలతో పాటు మరిన్ని పథకాలు జోడిస్తూ కాంగ్రెస్ అధిష్టానం అభయహస్తం మేనిఫెస్టో రూపొందించింది అన్నారు. దీంతో నిరుద్యోగుల పేదల కష్టాలు తీరి మౌలిక సదుపాయాలు చేకూరి కాంగ్రెస్ హయాంలో బంగారు భవిష్యత్తు వస్తుందన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మస్కు నరసింహ్మ,వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎంపిపి లు రాచర్ల వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీనివాస్ నాయక్ ,జిల్లా నాయకులు వరికుప్పల సుధాకర్, ఉప సర్పంచ్ నరసింహ్మ, ఎంపిటిసిలు భారతమ్మ, రాజేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సురేష్,రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షో ను విజయవంతం జరిగింది



## పాఠశాల క్రీడా సమాఖ్య నల్లగొండ ఉమ్మడి జిల్లాల క్రికెట్ టోర్నమెంటులో నలగొండ జిల్లా జట్టు ఘన విజయం

మిర్యాలగూడ ,నవంబర్ :– ( వార్త మిర్రర్) స్కూల్ గేమ్ ఫెడరేషన్ 17సంవత్సరాల బాల, బాలికల క్రికెట్ టోర్నమెంట్ , సెలెక్షన్ శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ జి ఎం క్రికెట్ అకాడమీలో సూర్యాపేట ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కు స్పాన్సర్ గా ఎస్ జి ఎం క్రికెట్ అకాడమీ విద్యార్థులకు క్రీడా , భోజన వసతులు ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్లో నలగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా, నల్గొండ జిల్లా క్రికెట్ జట్టు ప్రథమ బహుమతిని సాధించగా, భువనగిరి జట్టు ద్వితీయ స్థానం పొందారు. మూడు జిల్లాల మధ్య జరిగిన పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్లు డిసెంబర్ 5న జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొంటారని నలగొండ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి, వాసుదేవరావు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎస్.కె ఆజాం బాబా తెలియజేశారు. ఉమ్మడి నలగొండ జిల్లా క్రికెట్ బాలుర జట్టుకు కెప్టెన్ ఎన్ ,యశ్వంత్ ఎంపిక అయ్యారు. జిల్లా క్రికెట్ టీం సెలక్షన్ ను సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు పాల్, క్రికెట్ కోచుల ఆధ్వర్యంలో జిల్లా జట్టు ఎంపిక జరిగింది. ఈ టోర్నమెంట్ నిర్వహణలో పాల్గొన్న ఫిజికల్ డైరెక్టర్లు, గడ్డం వెంకటేశ్వర్లు, సురేందర్ రెడ్డి, నాగరాజు, విశ్వజ్ఞాచారి, ఏం సోమయ్య, ఎం కిరణ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్ ,గోవిందరెడ్డి ,సీతారామరెడ్డి, సునీల్ సైదులు పాల్గొన్నారు.



## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణరెడ్డిని గెలిపించండి ఈటెల రాజేందర్

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 18 యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గూడూరు నారాయణరెడ్డి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు,మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర రోడ్ షో లో పాల్గొని మాట్లాడుతూ అబద్ధపు హామీలు ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని ఉచిత సంక్షేమ పథకాలు అమలు చేసిన బిజెపి పార్టీని గెలిపించాలని, నవంబర్ 3న కెసిఆర్ ను ఫామ్ హౌస్ కు పంపాలని అన్నారు కెసిఆర్ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నిలబెట్టుకోలేదని ఇలాంటీ నమ్మకద్రోహిని గెలిపిస్తే రాబోయేది రావణ రాజ్యమే అని అన్నారు,మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి తెలంగాణలో ప్రతి బిడ్డపై ఒక లక్ష 25 వేల రూపాయల అప్పును మిగిల్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.వి శ్యామ్ సుందర్ రావు ఆంధ్ర ఎంపీ ఎన్నికల ఇన్చార్జ్ సోమ వీర్రాజు,మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ దాసరి మల్లేశం ఏలే చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు నాగేల్లి సుధాకర్ గౌడ్, రాష్ట్ర నాయకులు బందారపు లింగస్వామి గౌడ్,దంతూరి సత్తయ్య గౌడ్,ఉప సర్పంచ్ మైసొల్ల మచ్చ గిరి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ కృష్ణ బచ్చు శ్రీనివాస్,మాటూరి శివకుమార్,గుండా సందీప్,భాషవాడ బిక్షపతి,ఢొగి పర్తి సంతోష్ మారోజు అనిల్ కుమార్ పాతకోట నరేష్ నాగేల్లి పాండు,బర్ల మల్లేష్ మరియు వివిధ గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ 12వ వార్డ్ గడప గడప ప్రచారం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 18.కోరుట్ల పట్టణం లోని 12వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపు కోసం ప్రచారంలో భాగంగా సంజయ్ సతీమణిదీప్తి ప్రచారంలో పేదల కష్టాలు తీర్చేందుకే టిఆర్ఎస్ పార్టీ ఉన్నదని, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి, సేవ చేయడానికి, వాటిని పరిష్కరించడానికి, ప్రజలతో మమేకమై, ప్రజాసేవ చేయడానికి కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కౌన్సిలర్ ఆడేపు కమల మధు, మాజీ కౌన్సిలర్ గంద్ర శిల్ప, బర్ల ప్రభాకర్,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పైళ్ళ సతీమణి వనిత రెడ్డి ఇంటింటి ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 18యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి పైళ్ళ వనిత రెడ్డి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు,ఈ ప్రచారంలో భాగంగా ఆమె గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు,మరింత అభివృద్ధి జరగాలంటే మూడవ సారి పైళ్ల శేఖర్ రెడ్డిని అసెంబ్లీకి పంపించాలని అని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజాపేట మండలంలో కోనసాగుతున్న కాంగ్రెసు పార్టీ అభ్యర్థి ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 18 : యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కొండేటి చెరువు,పుట్టగూడెం,మల్లగూడెం గ్రామాల్లో కొనసాగుతున్న అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం.అడుగు అడుగున ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఓటు ఎలావేయాలో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న కాంగ్రెసు పార్టీ వివిధ శ్రేణులు.



## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బీర్ల ఐలన్న గెలుపు కొరకు కాంగ్రెసు నాయకుల గడప గడప ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 18 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని 280 వ బూత్ లో ఓటర్లకు ఎలక్షన్ ఈవీఎంలు (%జుఎవీ%) పై ఓటు వేసే విధానం పట్ల అవగాహన కల్పిస్తూ ఆలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యని గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్తిస్తున్న కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో బూత్ ఏజెంట్ మురారిషెట్టి మల్లేశం గుప్తా, వార్డ్ మెంబర్లు కోరే మల్లేష్,పంజాల పద్మ నర్సయ్య గౌడ్,నాయకులు కోరే బీరయ్య, జన్నాయికోడె యుగేందర్, తవిటి వెంకన్న ,మొలుగురి సత్యనారాయణ, మొగిలిపాక శ్యామ్, తొండల అనిల్,జెట్ట అనిల్,కోరే హరీష్,లోడి మహేష్,రాగీరు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## గడ్డం పురుషోత్తం రెడ్డికి మాతృవియోగం

చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 18చింతపల్లి మండలం వర్కాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి మాతృ మూర్తి గడ్డం అమృతమ్మ శనివారం పరమపదించడం వల్ల పార్టీ కార్యకర్తల ద్వారా విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై ఆమె పార్దీవదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గడ్డం పురుషోత్తం రెడ్డితల్లి అమృతమ్మ మరణించడం చాలా బాధాకరమని అన్నారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, కాసారం శ్రీను ఉన్నారు.



## గడప, గడప కు ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 18:మెట్పల్లి పట్టణంలో 11వ వార్డులో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను వివరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేస జువ్వాడి నర్సింగరావు ను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి బండ లింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య భాగవతుల సంఘం జిల్లా కార్యదర్శి ముగ్గు గణేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మైనారిటీలకు న్యాయం జరుగుతుంది కుంభం

### మైనారిటీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

### ముఖ్యఅతిథిగా హాజరైన కర్ణాటక శాసనసభ్యులు రిజ్వాన్ అర్షద్.

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 18యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్ లో ముస్లిం సోదరులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని మోసం చేసిన కేసీఆర్ కు బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ పార్టీతోనే మైనార్టీలకు న్యాయం జరుగుతుందని,గత తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న దౌర్జన్యాలకు అడ్డు అదుపు లేదని, వీటన్నింటినీ ఆపాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని సామాన్యులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్,టీపీసీసీ డెలిగేట్ తంగెల్లపల్లి రవికుమార్,అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు కుంభం శ్రీరామ్ రెడ్డి కుమార్తే కీర్తి రెడ్డి పట్టణ ప్రజాప్రతినిధులు,మైనారిటీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ,మహిళా విభాగం, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీర్పూర్ మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

వార్త మిర్రర్ రాయికల్/బీర్పూర్ ప్రతినిధి నవంబర్ 18బీర్పూర్ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ కి మద్దతుగా మండల కేంద్రంలో సమావేశం లో పాల్గొని సంజయ్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని, మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఓటు వేయాలని కోరిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత , అనంతరం తుంగురు యువ నాయకులు అజయ్ తమ్ముని వివాహా కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఎమ్మెల్సీ లు కవిత ,ఎల్ రమణ, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ ,మండల నాయకులు, కార్యకర్తలు,మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు



## నా బలమే... మీరు నా బలగమే నారాయణపూర్ సంస్థాన్ నారాయణపురం రోడ్ షోలో కోమటిరెడ్డి మునుగోడు ప్రజల ఆశీర్వాదంతో గెలుపు కాంగ్రెస్ దే.

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్బీమునుగోడు లో బిఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందని తాను కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావడంతో కే సి ఆర్ కి వణుకు పుడుతుందని కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు..శనివారం నారాయణపురం మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో కి భారీగా తరలివచ్చిన రాజగోపాల్ రెడ్డి అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు సిపిఐ కార్యకర్తలతో నారాయణపూర్ మండల కేంద్రం కిక్కిరిసింది.కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డితో పాటు సిపిఐ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు పల్లా వెంకటరెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ పున్న కైలాష్ నేత పాల్గొన్నారు..ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను ఏ నిర్ణయం తీసుకున్న సంచలనమే అన్నారు.తాను రాజీనామా చేసి బిజెపిలోకి వెళు ్తంటే కేసీఆర్ కి వెన్నులో వణుకు పుట్టింది అన్నారు..మద్యం కుంభకోణంలో కేసీఆర్ బిడ్డ కవితను వదిలేస్తే ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూశారన్నరు.కమ్యూనిస్టు సోదరుల కాళ్లు పట్టుకొని తనని ఓడ కొట్టిన తర్వాత మళ్లీ ఆ సోదరులను పక్కన పెట్టి మోసం చేశారన్నారు.. కేసీఆర్ ను ఓడించడానికి మనతో కలిసి పనిచేయడానికి వచ్చిన కమ్యూనిస్టు సోదరులను కడుపులో పెట్టుకుంటామన్నారు.అసెంబ్లీలో కొట్లాడే వ్యక్తి కావాలా అసెంబ్లీలో నిద్రపోయే వ్యక్తి కావలా ఆలోచన చేయాలన్నారు...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బిఆర్ఎస్ మూడు ముక్కలు అవుతుందన్నారు.కేటీఆర్ ఒక వైపు,కవిత ఒక వైపు హరీష్ రావు మరోవైపుగా ముక్కలవుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో బిసి ఎస్సి ఎస్టి ఎవరైనా ముఖ్యమంత్రి కావచ్చు.బిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్, ఆయన కొడుకు, ఆయన మనవడు తప్ప ఎవరిని ముఖ్యమంత్రి పీఠం ముట్టుకోనివ్వరని అన్నారు.చల్లమల్ల కృష్ణారెడ్డి పేరు సంవత్సరం క్రితం ఎవరికీ తెలువదని తలలో ఓడిస్తానని చలమల్ల కృష్ణారెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తన ప్రాణం పోయినా ప్రజలు తలదించుకునే పని చేయనన్నరు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తానని, మునుగోడు నియోజకవర్గాన్ని సిరిసిల్ల సిద్దిపేటను మించి అభివృద్ధి చేస్తానన్నారు.ఇక్కడి గిరిజన బిడ్డల పోడు భూములకు పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు.అత్యధిక మెజార్టీతో తనను గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు, కమ్యూనిస్టు నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుంభం గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 18 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో శనివారం రోజున భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి ఒక్క ఓటరుకు వివరిస్తూ ప్రచారం చేశారు,బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానాలను వారికి తెలియజేశారు, డిసెంబర్ 30న జరగబోయే ఎన్నికలలో చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కుంభం అనిల్ కుమార్ కుమార్ రెడ్డిని గెలిపించాలని వారు ఓటర్లకు తెలియజేశారు,ఈ ప్రచారంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం,వర్కింగ్ ప్రెసిడెంట్ పలుసం భాస్కర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేమాన్ దేవేందర్,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కా దామోదర్ రెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పులిగిల్లలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 18 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే గెలుపు కోసం గడప గడపకు ప్రచారాన్ని చేపట్టారు,రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గం బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని, గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా వారు ప్రతి ఒక్క ఓటర్ కి అభివృద్ధి పనులు చేసే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అది గమనించి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పులిగిల్ల గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు,ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపిటిసి బండారు ఎల్లయ్య,గ్రామ సర్పంచ్ జక్క వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ పైళ్ళ రవీందర్ రెడ్డి,పులిగిల్ల గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ మల్లేష్,బండారు యాదయ్య,బోబ్బల కృష్ణారెడ్డి,ఆలేటి కొండల్,వడ్డేమాన్ శ్రీనివాస్,మామిడి మోహన్,నక్కల నరేందర్ రెడ్డి,నక్కల అనిల్ కుమార్ రెడ్డి, దొడ్డి మురళి గ్రామ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.




## మార్వాడి ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న మహేశ్వరం అభ్యర్ది సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 18 : రాజస్థాని ఛత్రియ సమాజ్ ఆధ్వర్యంలో మహేశ్వరం పోతర్ల బాబయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి తో కలిసి హాజరైన మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...భారతదేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు మహేశ్వరం నియోజకవర్గము నిలయంగా మారిందని,అందరూ అన్నదమ్ముల వలె ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారన్నారు.ఈ ప్రాంతంలో దేశంలోని వ్యాపార,వాణిజ్య సంస్థలే కాకుండా ఫ్యాక్స్ కాన్, అమెజాన్,మలాబర్ గోల్డ్ లాంటి జాతీయ,అంతర్జాతీయ, ప్రపంచ స్థాయి సంస్థలకు నిలయంగా మారిందన్నారు.రాజస్థాని సమాజ్ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఎన్నికల అనంతరం సమాజ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తామన్నారు.ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ఈవిఎం లో 3 నంబర్ లో ఉండే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వారంతా సబితమ్మకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కారు గుర్తుపై ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలో నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకువెళ్తుందని పేర్కొన్నారు. సబితమ్మకు మద్దతు తెల్పిన రాజస్థాని సమాజ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.



## కుంభం గెలుపు కోసం వారి సోదరీమణుల ఇంటింటి ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 18యాదద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భువనగిరి నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపుకై అనిల్ రెడ్డి సోదరిమనులు విజయలక్ష్మి, ఝాన్సీ లక్ష్మి లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని ఇంటింటికి ప్రతి గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 సంక్షేమం పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరిస్తూ,కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేసిన సేవలను ప్రజలకు వివరిస్తు చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోదరిమణుల ప్రచారానికి గ్రామస్తులు మంగళ హారతులతో స్వాగతం పలికారు,ఈ కార్యక్రమంలో మిరియాల శ్రీనివాస్, రాపోలు శ్రీనివాస్, బోల్లు శ్రీనివాస్,సుంకి వెంకన్న,పబ్బు శెట్టయ్య,వర్కాల గోవర్దన్, రేగు మల్లికార్జున్,బొట్టు శ్రీనివాస్,బోల్లు కృష్ణ, మిరియాల మాధురి, బోల్లు సారమ్మ, రాజేశ్వరి,కీర్తి భారతమ్మ,పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ యువనేత ఇంద్రనీల్ ఇంటింట ప్రచారం

భీమదేవరపల్లి: వార్త మిర్రర్ ప్రతినిధి 18 నవంబర్భీమదేవరపల్లి: కోహెడ బస్వాపూర్ శనిగరం తంగళ్ళపల్లి గ్రామాలలో హుస్నాబాద్ టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ తనయుడు యువనేత విడుదలైంది ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు టిఆర్ఎస్ శ్రేణులతో ప్రతి ఇల్లు తిరుగుతూ కార్యకర్తల్లో కొత్త జోష్ నింపుతూ ప్రతి ఒక్కరిని ఆపేయంగా పలకరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ కు హ్యాట్రిక్ విజయనందించాలని కోరారు అభివృద్ధి టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దని ఇంద్రనీల్ తెలిపారు



## దేవరకొండలో బాలునాయక్ గెలుపు అభివృద్ధికి మలుపు

## దేవరకొండ లో ప్రజలుకాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్నారు :::బాలు నాయక్ సతీమణి లక్ష్మీ ప్రసన్న

### 5 వ వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్

దేవరకొండ నవంబర్ 18 వార్త మిర్రర్ :కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కర్ణాటక తరహాలో 6 గ్యారంటీ స్కీములను అమలు చేస్తారని దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ అన్నారు. దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గెలుపు కోరుతూ ఆయన సతీమణి లక్ష్మీ ప్రసన్న తో శనివారం పట్టణంలోని ఐదవ వార్డ్ లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుతూ బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. గడచిన పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు చేసిందేమీ లేదని పేర్కొన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ స్కీములైన మహాలక్ష్మి ,ఇందిరమ్మ ఇల్లు, వికాసం, గృహజ్యోతి ,రైతు భరోసా, చేయూత, పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నేనావత్ బాలునాయక్ సతీమణి జ్యోతి ప్రసన్న మాట్లాడుతూ బాలు నాయక్ గెలిపించడం కోసం ప్రజలు మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ముందుకు వస్తున్నారని తెలిపారు .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యునుస్, జరుపుల జాగృతి మైనంపల్లి ఎంపీటీసీ కోర్ర గౌతమి రామ్ సింగ్ ,దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు బత్తుల అమర్, వార్డు కౌన్సిలర్ పోన్నబోయిన భూదేవి సైదులు, రైతుబంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య అభిలాష్, పగిడిమర్రి విశ్వం, కోఆప్షన్ సభ్యురాలు తాయాబా ఫాతిమా, గౌరు శీను, నేతాల భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, కడారి కిరణ్, ఉమేర్ ,కుమార్, అల్లావుద్దీన్, ప్రసాద్ ,సిపిఐ నాయకులు వెంకట రాములు, మల్లయ్య ,జాకీర్ ,తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఖిల్లా పై బీ ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం

### కేర్చిపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు.



వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 18యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు మీడియాతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలంగాణలో అధికారం చేపట్టబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని,రాష్ట్ర ప్రజలు మూడవసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ కావాలని కోరుకుంటున్నారని అన్నారు,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని ప్రజలకు చేరువయ్యాయి అని దళిత బంధు బీసీ బందు రైతు బీమా రైతు బంధు 24 గంటల కరెంటు ఇటువంటి మరెన్నో పథకాలు రాష్ట్ర ప్రజలందరికీ సమన్యాయం చేశాయని,అందుకే కేసిఆర్ పై ప్రజలకు నమ్మకం ఉందని రాబోయే రోజుల్లో సరికొత్త పథకాలను కెసిఆర్ తీసుకొస్తారని అన్నారు,భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళశేఖర్ రెడ్డి గత తొమ్మిదేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారని,పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల వారికి తన సొంత నిధులతో ఎంతోమందికి ఆర్థిక సహాయాన్ని చేశారని అడిగిన వెంటనే తన మన అనే భేదం లేకుండా అందరికీ తన వంతు సహాయం అందించే గొప్పవ్యక్తి అని,రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొంది, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తారని మా ఎమ్మెల్యే పై నియోజకవర్గ ప్రజలకు అపారమైన నమ్మకం ఉందని అన్నారు, అందుకే భువనగిరి నియోజకవర్గ ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో మన ఎమ్మెల్యేని గెలిపించాలని అన్నారు,ఏది ఏమైనప్పటికిని భువనగిరి ఖిల్లా పై మూడవసారి బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం అని ఆమె అన్నారు.



## బిఆర్ఎస్ తోనే రాష్ట్ర అభివృద్ధి:రమేష్ గుప్తా

కీసర,వార్త మిర్రర్,నవంబర్18:బిఆర్ఎస్ తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని కీసర మాజీ ఎంపీటీసీ బిల్దే రమేష్ గుప్తా అన్నారు. శనివారం కీసరలో గడపగడపకు ప్రచారం లో భాగంగా బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఓటర్ల దృష్టికి తీసుకెళ్లారు.మేడ్చల్ నియోజకవర్గం లో చామకూర మల్లారెడ్డి అభివృద్ధికి పెద్దపీట వేశారని,ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు గణేష్ చారి,కందాడి ముత్యం రెడ్డి,జూపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గం పై చిత్తశుద్ధి లేని బీఆర్ఎస్ పార్టీ

### చందంపేట మండలాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే

### కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్



చందంపేట నవంబర్ 18 వార్త మిర్రర్ బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు నమ్మకం కోల్పోయారని పదేళ్ల పాలల్లో ప్రజలకు అభివృద్ధి అని చెప్పి ఎమ్మెల్యేలు ఆస్తులు సంపాదించుకోవడమే అభివృద్ధి అనే దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం నాడు చందంపేట మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉస్మాన్ కుంట, దేవర్ చర్ల, బొల్లారం, తెల్దేవర్ పల్లి, పాత తెల్ దేవర పల్లి, మోత్య తండా, కోరుట్ల,మూరుపునూతల,చందంపేట మూడుదండ్ల గ్రామాలలో విస్తృతంగా భారీ సంఖ్యలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంగళ హారతులతో సాదర స్వాగతలతో గ్రామాలలో ఆడపడుచులు ఆహ్వానించారు. ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో అత్యంత వెనుకబడిన మండలంగా చందంపేట మండలం ఉందని చందంపేట మండల అభివృద్ధి కోసం ఆనాడు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి గ్రామాలలో కనపడుతుంది తప్ప బీఆర్ఎస్ పార్టీ చేసినా అభివృద్ధి ఎక్కడ కనపడటం లేదని ఆయన మండిపడ్డారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలకు కోసం 2004-2014 హయాంలో కాంగ్రెస్ పార్టీ వేసిన రోడ్లే తప్ప ఆ రోడ్లను రెన్యువల్ చేయాలన్న కనీస అవగాహన లేని స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అని ఆయన అన్నారు. గడచిన పది సంవత్సరాల్లో నియోజకవర్గంలో రోడ్ల దుస్థితి ఇలానే ఉందని ఆయన తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఎస్ఎల్బీసీ టన్నెల్, నక్కల గండి, పెళ్లి పాకల రిజర్వాయర్ లు ప్రజల సౌకర్యార్థం 85 శాతం పనులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పూర్తి చేశామని ఆయన అన్నారు. మిగిలిన 15 శాతం పనులు చేయడంలో పూర్తిగా వివరమైన బిఆర్ఎస్ పార్టీ. దేవరకొండ నియోజకవర్గం లో డిండి ఎత్తిపోతల పథకాన్ని రెండు సంవత్సరాలలో పూర్తిచేసి దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు నీరు అందిస్తానని గత ఎనిమిది సంవత్సరాల క్రితం చర్ల గూడెంలో శంకుస్థాపన చేసి మరచి పోయిన కేసీఆర్. దేవరకొండ నియోజకవర్గం పట్ల సీఎం కేసీఆర్ కు చిత్తశుద్ధి లేదు. దేవరకొండ నియోజకవర్గం లో సీఎం కేసీఆర్ 2014,2018,2023 దేవరకొండలో ఎన్నికల సమయంలో దేవరకొండ నియోజకవర్గం లోని నక్కలగండి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని పూర్తి చేస్తానన్న కేసీఆర్ ఇప్పటికీ తన సీఎం కూర్చునే కాపాడుకుంటూ ఉన్నాడే తప్ప దేవరకొండ నియోజకవర్గం ప్రజలపై ఎటువంటి ప్రేమాభిమానాలు లేవని కేసీఆర్ చెప్పే మాటలు కలబోలి మాటలు గాని మిగిలిపోయయని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకొండ నియోజకవర్గం లో 85 శాతం పూర్తయిన ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో నీరు అందిస్తామని ఆయన తెలిపారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలకు చెడిపోయిన రోడ్లను మరమ్మత్తులు చేపట్టి పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణాన్ని చేపడతామని ఆయన అన్నారు. నియోజకవర్గంలో చందంపేట మండలాన్ని అభివృద్ధి పథంలో నడపకుండా వారి స్వలాభాల కోసం వారి రాజకీయ ఎదుగుదల కోసం గ్రామాలను అభివృద్ధి పరచకుండా కోట్ల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేసిన బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన తెలియజేశారు. అనంతరం చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలాలలో టిఆర్ఎస్ పార్టీ ఆగడాలకు అంతులేకుండా పోయిందని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులపై దాడులు చేయడం సబబు కాదని ఆయన అన్నారు.మండలంలో బిఆర్ఎస్ పార్టీ నిధుల దుర్విని చేయడంలో మండల నాయకులు ముఖ్య పాత్ర పోషించారని ఆయన మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో చందంపేట మండల ప్రజలు దేవరకొండ నియోజకవర్గం ప్రజలు అధికార టీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పబోతున్నారని దేవరకొండ నియోజకవర్గం లో బాలు నాయక్ విజయాన్ని ఎవరు ఆపలేరు అడ్డుకోలేరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ దేవరకొండ ఎంపీపీ జాను యాదవ్ రైతుబంధు అధ్యక్షులు శివందాసు కృష్ణయ్య, చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగ్య నాయక్, చందంపేట జెడ్పిటిసి, చందంపేట ఎంపీపీ పార్వతి చందు నాయక్, చందంపేట ఎంపీటీసీ నోముల మల్లయ్య యాదవ్, చందంపేట మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ సాధిక్, చందంపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల రాములు చందంపేట మండల యువకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## మిర్యాలగూడ అసెంబ్లీ నియోజక వర్గంలో జోరు అందుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సతీమణి విస్తృత ప్రచారం

మిర్యాలగూడ, నవంబర్:-18 ( వార్త మిర్రర్ మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం చేపట్టింది. పార్టీ అభ్యర్థి ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం మిర్యాలగూడ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి ఈ ఎన్నికలలో పోటీలో ఉన్న తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా బిఎల్ఆర్ సతీమణి మాధవి పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పథకాలతోపాటు, బి ఎల్ ఆర్ చేస్తున్న సామాజిక సంక్షేమ పథకాలైన శ్రీనివాస కళ్యాణ లక్ష్మి పథకం, తో పాటు తాము చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ అసమర్థ బిఆర్ ఎస్ పార్టీని ఓడించాలని మహిళలకు వివరిస్తున్నారు. నియోజకవర్గంగ వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా దామరచర్ల మండలం కేశవ పురం , రామోజీ తండా, దన్యాల బండ తండా, మాన్ తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అవినీతి, అధికార మదంతో తానే సర్వం అనుకునే, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న అభ్యర్థికి ఈ ఎన్నికలలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు, కార్మికులు , రైతులు, ఉద్యోగస్తులు చైతన్యవంతమై బి.ఆర్.ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ , కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, మండల పార్టీ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సైదా నాయక్, ఎంపీటీసీ లు రజిత దేవేందర్, నాగు నాయక్, సర్పంచులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ నాయకుడి తీరుతో పార్టీ మారుతున్న ప్రజాప్రతినిధులు

### సీతారాంపురం సర్పంచ్ నాళి మహేష్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

### పాయం సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న భూపాలపట్నం ఉపసర్పంచ్

### బిఆ నాయకుడి తీరుతోనే దూరం అవుతున్న ప్రజా ప్రతినిధులు

### గిరిజన సర్పంచ్ లతో ఎమ్మెల్యే రేగా ఒకసారైనా సమావేశం ఏర్పాటు చేశారా: కొర్సా కృష్ణంరాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, (వార్త మిర్రర్): నవంబర్ 18. ఆ నాయకుడు తీరుతోనే విసుగెత్తిన ప్రజాప్రతినిధులు ఒక్కొక్కరు వరుసగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. ఆయన ప్రభావంతో బీఆర్ఎస్ పార్టీ పినపాక మండలంలో ఖాళీ అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఆ ప్రభావంతోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం భూపాలపట్నం గ్రామంలో కొన్ని రోజుల క్రితం భూపాలపట్నం సర్పంచ్ కోర్సా కృష్ణంరాజు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. భూపాలపట్నం సర్పంచ్ బాటలోనే సీతారాంపురం సర్పంచ్ నాలి మహేష్ భూపాలపట్నం ఉపసర్పంచ్ నిట్టా వెంకటేశ్వర్లు పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఒగింది ఏమీ లేదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో భూపాలపట్నంసర్పంచ్కృష్ణంరాజు, వార శంకర్ మొదలైన పాల్గొన్నారు.



## ఓటు హక్కును ప్రజలు నిర్భయంగా వినియోగించుకోవాలి

### ఆమనగల్లులో 15 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు

### శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్, నవంబర్ 18 : ప్రజలు నిర్ణయంగా, స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పారా మిలటరీ, సిఐఎస్ఎఫ్ స్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. పట్టణంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి గుండా ఆమనగల్లు పురవీధుల్లో కవాతు చేశారు. అనంతరం డిసిపి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 15 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని 100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన కోరారు. అభ్యర్థులు ఎవరైనా మద్యం, డబ్బులు పంపిణీ చేసిన ప్రజలు తమకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని డీసీపీ తెలిపారు. ఆమనగల్లు కు సంబంధించి అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డిని స్పెషల్ అధికారిగా సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్రా నియమించినట్లు తెలిపారు. ప్రజలు నిర్భయంగా 9490612459 కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఆయన వెంట షాద్నగర్ ఏసిపి రంగస్వామి, ఆమనగల్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం నాయక్, ఏ ఎస్ ఐ యాదయ్య పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## జనం మధ్యలో ఉండి పనిచేస్తా బీఎస్పీ అభ్యర్థి దాసారపు శ్రీనివాస్

మందమర్రి, నవంబర్ 18,వార్త మిర్రర్:-ప్రస్తుతం చెన్నూరు నియోజవర్గంలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి ఇరువురు స్థానికేతరులని,స్థానికుడైని తనను గెలిపిస్తే ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, జనం మధ్యలో ఉండి పనిచేస్తూ, ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని బిఎస్పి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దాసారపు శ్రీనివాస్ హామీ ఇచ్చారు.శనివారం మందమర్రి పట్టణం నుండి రామకృష్ణాపూర్ పట్టణం వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించగా, ఇట్టి ర్యాలీకి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి, దళితుల ఆత్మగౌరవానికై ఎన్నికల బరిలో నిలిచానని, చెన్నూరు బరిలో స్థానికుని తాను మాత్రమేనని తెలిపారు.బిఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థులు ఇరువురు డబ్బు సంచులతో ప్రజలను,నాయకులను కొనుగోలు చేస్తూ, డబ్బులతో రాజకీయం చేయాలని చూస్తున్నారని, డబ్బు దురంహాకారంతో ఒకరు, అధికార దర్పంతో మరొకరు నియోజకవర్గంలో ఎన్నికల బరిలో నిలిచారని ఆరోపించారు. స్థానికులైన తనకు నియోజకవర్గంలోని ప్రజల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్నదని, నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని, ఇరువురి పాలనలో నిరుద్యోగ యువతకు ఎలాంటి లబ్ధి చేకూరాలేదని విమర్శించారు. తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్, నియోజకవర్గ ఎమ్మెల్యే బాల్క సుమన్ పట్టణంలో పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి, పేదలకు ఎందుకు పంచలేదని ప్రశ్నించారు.అదేవిధంగా 1957 నుండి నియోజకవర్గంలో అధికారంలోనున్నామని చెప్పుకుంటున్న గడ్డం సోదరులు ఎందుకు స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. వారి ఇరువురికి నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగి హక్కులేదని విమర్శించారు. నియోజవర్గ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, ఉన్న సింగరేణి బొగ్గు గనులు తగ్గిపోవడంతో సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతం రగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి బీఆర్ఎస్లకు కాంగ్రెస్లకు ప్రజలే అసలైన ప్రతిపక్షం అని అభివర్ణించారు. గతంలో ఎన్నికల సమయంలో 100 కేసులు, సెంటు సీసా ల నడుమ పోరు అని ప్రచారం నిర్వహించగా,నేడు 100 కేసులు కాస్త 100 కోట్లు అయ్యాయని, సెంటు సీసాలు కాస్త డబ్బు సంచులతో నాయకులను మింగే రాజకీయ అనకొండ అయిందని, కేవలం తమ అవసరాల కోసమే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.దేశం గర్వించదగ్గ నాయకుడు బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కొనియాడారు. చైతన్య నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్ అంచనాలను తలకిందులు చేస్తూ, ప్రతి ఒక్కరు తనకు అవకాశం ఇచ్చి, ఆశీర్వదించి, బిఎస్పి పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా అధ్యక్షుడు ఎంవి గుణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## అఖిల్ 6 ఎందుకు లేటంటే

ఏజెంట్ డిజాస్టర్ గాయం అభిమానులు మర్చిపోయారేమో కానీ అఖిల్ ఆలోచనల మీద మాత్రం దాని ప్రభావం గట్టిగానే పడింది. రిలీజైన మూడో రోజే ఫలితం చూడలేక దుబాయ్ వెళ్లిపోవడం దగ్గరి నుంచే ఈ అంతర్మథనం మొదలైంది. దానికి తోడు ఓటిటి స్ట్రీమింగ్ సైతం వివాదంలో చిక్కి నెలల తరబడి ఎదురు చూస్తున్నా బయటికి రాకపోవడం పట్ల ఫ్యాన్స్ ఒకరకంగా సంతోషంగానే ఫీలవుతున్నారు. అఖిల్ నెక్స్ట్ చేయబోయే కొత్త సినిమా ఇప్పటిదాకా షురూ కాలేదు. అదిగో ఇదిగో అంటున్నారు తప్పించి ఖచ్చితంగా ఫలానా టైం, డేట్ చెప్పడం లేదు. దానికి దాదాపు చెక్ పడినట్టే. యువి క్రియేషన్స్ నిర్మించబోయే అఖిల్ 6 వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలో సెట్స్ పైకి వెళ్లనుంది. అంత టైం ఎందుకంటే స్క్రిప్ట్ విషయంలో ఒకటికి పది జాగ్రత్తలు తీసుకుని ఫైనల్ వెర్షన్ లాక్ చేస్తారట. నాగార్జున నా సామి రంగా, బిగ్ బాస్ 7తో బిజీగా ఉండటంతో జనవరిలో ఓసారి నెరేషన్ విన్నాక లాక్ చేయాలని చూస్తున్నారని వినికిడి. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వంద కోట్ల బడ్జెట్ తో అఖిల్ కెరీర్ లోనే ఖరీదైన సినిమాగా రూపొందుతోంది. యువి సంస్థలో ఎప్పటి నుంచో అసోసియేట్ గా ఉన్న అనిల్ కుమార్ ఈ ప్యాన్ ఇండియా మూవీతో దర్శకుడిగా డెబ్యూ చేయబోతున్నాడు. ఒకపక్క చిరంజీవితో విశ్వంభరని రెండు వందల కోట్ల బడ్జెట్ తో సిద్ధం చేస్తున్న యువి ఇంకో పక్క అఖిల్ మీద మరో వంద కోట్ల పెట్టుబడిని రెడీ చేస్తోంది. అనుష్కతో భాగమతి 2 ప్రచారం జరిగింది కానీ అదంతా ఉత్తుత్తిదేనని, అసలు కథే రెడీగా లేదని తర్వాత తేలిపోయింది.



## రణబీర్ నన్ను వేధించడమా?

ఫిలిం సెలబ్రెటీల గురించి మీడియాలో.. సోషల్ మీడియాలో అనేక పుకార్లు వస్తుంటాయి. వాటన్నింటి గురించి వాళ్లు పట్టించుకోవడం మొదలుపెడితే అంతే సంగతులు. అందుకే చాలా వరకు వీటిని లైట్ తీసుకుని ముందుకు వెళ్లిపోతుంటారు సెలబ్రెటీలు. కానీ వ్యక్తిగత విషయాల మీద పదే పదే టార్గెట్ చేస్తే మాత్రం ఎలాంటి వాళ్లకైనా బాధ వేస్తుంది. ఏదో ఒక దశలో బరస్ట్ అవుతారు. మీడియా, సోషల్ మీడియా వార్తలను చాలా తేలిగ్గా తీసుకునేట్లు కనిపించే ఆలియా భట్ సైతం కొన్ని విషయాల్లో తన గురించి వచ్చే రూమర్లు చూసి చాలా బాధ పడిందట. ముఖ్యంగా తన వ్యక్తిగత విషయాలు, భర్త రణబీర్ కపూర్‌తో రిలేషన్ విషయంలో వచ్చే వార్తలు తనను బాధ పెట్టాయని కాఫీ విత్ కరణ్ షోలో ఆమె వెల్లడించింది.గతంలో కాఫీ విత్ కరణ్ షోలో తాను మాట్లాడుతూ.. రణబీర్‌కు తాను లిప్‌స్టిక్ వేస్తే నచ్చదని, వెంటనే తీసేయమంటాడని చెప్పానని.. కానీ దాన్ని తప్పుగా అర్థం చేసుకుని తనను అతను వేధిస్తున్నాడంటూ వార్తలు రాశాడని.. ఇది తననెంతో బాధించిందని ఆలియా చెప్పింది. రణబీర్ చాలా మంచి వ్యక్తి అని.. అతను తననెంతో బాగా చూసుకుంటాడని ఆమె వ్యాఖ్యానించింది. తన వైవాహిక జీవితంలో సమస్యలున్నట్లు చాలాసార్లు రూమర్లు క్రియేట్ చేశారని.. ఒకప్పుడు బాధ పడ్డా తర్వాత పట్టించుకోవడం మానేశానని ఆమె అంది. తాను కొవ్వు తగ్గించుకుని సన్నగా మారడం కోసం.. అలాగే తన చర్మాన్ని తెల్లగా చేసుకోవడం కోసం సర్జరీలను ఆశ్రయించానని కూడా ప్రచారం చేశానని.. ఈ ఇంటర్నెట్ యుగంలో ఇలాంటి రూమర్లు వస్తూనే ఉంటాయని.. వీటిని తేలిగ్గా తీసుకుని ముందుకు వెళ్లిపోవాల్సిందే అని ఆలియా అభిప్రాయపడింది.

## రాజకీయ నాయకుడిగా మారిన హీరో నాని

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం హాయ్ నాన్న నాని 30గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. టాలీవుడ్ భామ, సీతారామం ఫేం మృణాళ్ ఠాకూర్ ఈ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్, సెకండ్ సింగిల్‌లను లాంఛ్ చేయగా.. ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ సినిమా డిసెంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్స్ వేగం పెంచింది. అయితే తెలంగాణలో ఎన్నికల ఫీవర్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో చిత్రబృందం ప్రమోషన్స్‌ను వింతగా ప్లాన్ చేసింది. ఈ సినిమా నుంచి రాజకీయ నాయకుడి గెటప్‌లో ఉన్న నాని పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌కు ఇది ఎన్నికల సీజన్. ఇందులో మనం ఎందుకు జాయిన్ కాకూడదు.. డిసెంబర్ 7న మీ ప్రేమను మాకు ఇవ్వాలి. మీ ఓటు మాకే వేయాలి. ఇట్లు.. మీ 'హాయ్ నాన్న' పార్టీ ప్రెసిడెంట్ విరాజ్" అని క్యాప్షన్ ఇచ్చింది. కాగా ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఇక ఈ మూవీలో నాని కూతురి పాత్రలో బేబి కైరా ఖన్నా నటిస్తోంది. ఈ చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి డాక్టర్ విజేందర్ రెడ్డి తీగల, మూర్తి కేవీఎస్ తెరకెక్కిస్తున్నారు.





## బాలయ్య సినిమాలో దుల్కర్ సల్మాన్

ఈ ఏడాది సంక్రాంతికి వాల్తేరు వీరయ్య రూపంలో భారీ బ్లాక్ బస్టర్ ఖాతాలో వేసుకున్న దర్శకుడు బాబీ ఇప్పుడు బాలకృష్ణతో చేయబోతున్న సంగతి తెలిసిందే. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ యాక్షన్ మూవీ ఇటీవలే రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టుకుంది.ప్రీ లుక్ లో గొడ్డలి, దాని మీద రేబాన్ గాగుల్స్ తో ఏ రేంజ్ లో మాస్ ఉండబోతోందో క్లూ ఇచ్చిన బాబీ క్యాస్టింగ్ విషయంలోనూ క్రేజీగా వెళ్తున్నాడని లేటెస్ట్ అప్డేట్. ఒక కీలక పాత్ర కోసం దుల్కర్ సల్మాన్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టు తెలిసింది. రేపు అధికారికంగా ప్రకటించే అవకాశముంది. మహానటి తర్వాత తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న దుల్కర్ కు కనులు కనులను దోచాయంటే మార్కెట్ ని పెంచింది. స్ట్రెయిట్ అయినా డబ్బింగ్ అయినా స్వంతంగా తన గొంతే వినిపించే ఈ విలక్షణ యంగ్ హీరో టాలీవుడ్ నుంచి ఏదైనా క్రేజీ ఆఫర్ వస్తే నో అనకుండా ఉండలేడు. వీరసింహారెడ్డి ఫేమ్ హనీ రోస్ తో పాటు కలర్ ఫోటో చాందిని చౌదరిఆల్రెడీ ఎంపికైన లిస్టులో ఉన్నారు. హీరోయిన్ ఎవరన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇందులో బాలయ్య చాలా రకాల గెటప్స్ లో కనిపిస్తారని ఇప్పటికే లీక్ వచ్చింది. షాకింగ్ లుక్స్ ఉంటాయని వినికిడి. వచ్చే ఏడాది వేసవి ఏప్రిల్ లో విడుదల చేయాలనే లక్ష్యంతో వర్క్ చేస్తున్నారు. మార్చ్ లో ఏపీ ఎన్నికలు రావొచ్చు కనక బాలయ్య తెలుగుదేశం తరఫున పార్టీ ప్రచారంలో బిజీ అవుతారు. ఆలోగా ఆయనకు సంబంధించిన టాకీ పార్ట్, పాటలు పూర్తి చేసుకుంటే పోస్ట్ ప్రొడక్షన్ కి కావాల్సినంత సమయం దొరుకుతుంది. సంగీత దర్శకుడి విషయం ఇంకా తేలలేదు. తమన్, దేవిశ్రీ ప్రసాద్, అనిరుద్ రవిచందర్ ఇలా మూడు పేర్లు చక్కర్లు కొడుతున్నాయి కానీ ఫైనల్ గా ఎవరు లాక్ అవుతారన్నది వేచి చూడాలి. ఎన్బికె 109గా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు టైటిల్ ఇంకా ఫిక్స్ చేయలేదు.



## టీపిసీసీ కార్యదర్శి పదవికి, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన అమరేందర్ రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 18:-( వార్త మిర్రర్ ) నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి శనివారం హైదరాబాదులో మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. మళ్లీ దశ తెలంగాణ ఉద్యమ కాలంలో టిఆర్ఎస్ పార్టీలో ఉండి 2014 ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన నల్లమోతు భాస్కర్ రావు టిఆర్ఎస్ పార్టీలో చేరి, 2018 ఎన్నికలలో మిర్యాలగూడ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నల్లమోతు భాస్కరరావుకు టికెట్ ఇవ్వడంతో, అమరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.2018 ఎన్నికలలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆర్ కృష్ణయ్య పోటీలో ఉండగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. ఈసారి జరిగే ఎన్నికలకు మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఈసారి బిఎల్ఆర్ కు కేటాయించడంతో, కాంగ్రెస్ పార్టీ లో తనకు తగిన గుర్తింపు ఇవ్వకపోవడంతో తిరిగి బిఆర్ఎస్ పార్టీలో మిర్యాలగూడ బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో హైదరాబాదులో మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్, తిరునగరు భార్గవ్, నల్గొండ రైతు బంధు జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి , బి ఆర్ఎస్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుపోయి పార్టీ అభ్యర్థి భాస్కరరావు విజయం కోసం కృషి చేస్తానని అన్నారు. టిపిసిసి కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు అలుగుబల్లి అమరేందర్ రెడ్డి తెలిపారు.



## నన్ను గెలిపిస్తే... అసెంబ్లిలో హుస్నాబాద్ ప్రజల గొంతుకై వినిపిస్తా
## హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 18నన్ను గెలిపిస్తే ... అసెంబ్లీ లో హుస్నాబాద్ ప్రజల గొంతుకై వినిపిస్తానని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం ప్రభాకర్ శనివారం రోజున కోహెడ మండలంలోని శనిగరం,గుండా రెడ్డి పల్లి, తంగెళ్ళ పల్లి,కూరెళ్ళ,కొండేటి పల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ తనను హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ ప్రజల సమస్యలను అసెంబ్లీలో వినిపిస్తానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ పదేళ్ల పాలనలో శాసనసభలో ఎన్నిసార్లు మాట్లాడాడు అని, ఎంపీగా పార్లమెంట్లో తన గలం విప్పి నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేశానో చూపెడతానని పొన్నమన్నారు. హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజల కన్నీరు... కేసీఆర్ నియోజక వర్గానికి సాగునీరు అని, ఏక కాలంలో ఋణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేననీ హుస్నాబాద్ నియోజకవర్గం అంటే సెంటిమెంట్ గా భావించే కేసీఆర్, డెవలప్ మెంట్ విషయం లో మాత్రం పక్క నియోజకవర్గాలకు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో లక్ష రూపాయల ఋణ మాఫీ చేసిందని, ఫి రీయింబర్స్ మెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ నే ననీ, ఉద్యోగ అవకాశాలు సైతం కాంగ్రెస్ పార్టీ హయాం లో ఇచ్చామని, రేషన్ కార్డు పై 9 రకాల సరుకులు ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మీద కట్టుబడి ఉంటుందని పొన్నం అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం తో పాటుగా సీపీఐ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సామాజిక సేవకురాలు మంజులా రెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బస్వ రాజు శంకర్, మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, సీపీఐ మండల కార్యదర్శి ముంజ గోపి, వరికొలు ఎంపిటిసి జయరాజు, మాజీ సర్పంచ్ లు శెట్టి సుధాకర్, దొమ్మాట జగన్ రెడ్డి, గొరిట్యాల లక్ష్మణ్, భీం రెడ్డి మల్లా రెడ్డి, వకులా భరణం భాను ప్రకాష్, నారాయణ గౌడ్, ఉప సర్పచ్ తడిసిన నారాయణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కత్తి నర్సయ్య మాజీ సర్పంచ్, పాము రాజేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకట స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింత కింది శంకర్, మైనార్టి సెల్ మహమ్మద్ అంకూస్, కిసాన్ సెల్ అధ్యక్షులు భీం రెడ్డి తిరుపతి రెడ్డి, బందెల బాల కిషన్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ,గ్రామ శాఖల అధ్యక్షులు ఎండి నసిర్, జాప రాజిరెడ్డి, బండారి రవీందర్, బోయినీ సంపత్, బండారి శ్రీశైలం, గడిచేర్ల సంపత్ కుమార్, పులిరాజు, యాటేల్లి రాజమౌళి, చిగిరీ కొమురయ్య పలు గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## నిరుపేద అనాథ యువతికి ఆర్థిక సాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 18రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సంధ్యా అనే యువతి వివాహానికి ఖర్చుల నిమిత్తంఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎనిమిది వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా యువతి బంధువు లక్ష్మీనారాయణ మాట్లాడుతూఅమ్మ నాన్న మరణించడంతో అనాథగా పేదరికంలో ఉన్న యువతి కిస్వచ్ఛందంగా ఎలాంటి లాంఛనాలు లేకుండా వివాహం చేసుకుంటానని ఓ యువకుడు ముందుకు రావడంతో పెళ్లి చేయ నిర్ణయించామనివివాహ ఖర్చుల నిమిత్తం దాతల ఆర్థిక సహాయం కోరి ఉన్నామని మానవత్వంతో దాతల పెండ్లి ఖర్చుకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించి సహాయం చేసిన ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలోకడ కుంట్ల జగదీశ్వర్, ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, ఇమ్మడి విజయ్ కళ్ళెం శ్రీనివాస్, యాచమనేని కిరణ్ రావ్, సురేష్ రాజు రాము రమేష్, తదితరులు పాల్గొన్నారు



## కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం రాష్ట్ర అభివృద్ధిని సాధించుకుందాం
### టి.పి.సి.సి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం కామారెడ్డిలో టీ.పీ.సీ.సీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేసి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలని అన్నారు కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ అరాచక పాలనను అంతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు నిరుద్యోగులు యువతకు ఉపాధి కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అన్నారు పొన్నం అశోక్ గౌడ్ "దళిత బంధు "బీసీ బందు "మైనార్టీ బందు పేరిట ఆయా వర్గాలను దారుణంగా మోసం చేశారని ఆరోపించారు ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సూచించారు తెలంగాణ ప్రజల ఆశయాల కోసం ఆకాంక్షల కోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పదేళ్లు బిఆర్ఎస్ పాలనల్లో ఏ వర్గం ప్రజలకు న్యాయం జరగలేదని తెలిపారు పొన్నం అశోక్ గౌడ్ కాంగ్రెస్ కు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ఋణం తీర్చుకోవాలని అన్నారు కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు తెలంగాణలో ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని 6 గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు టి.పి.సి.సి రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కామారెడ్డి లో కాంగ్రెస్ గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ న్యాయవాదులు లీగల్ సెల్ కో చైర్మన్ రామచంద్ర రెడ్డి రాపర్తి వెంకటేష్ గౌడ్ దామోదర్ రెడ్డి రమేష్ చంద్ర గౌడ్ కీర్తి కాంత్ నాగరాజు శ్రీనివాస్ గౌడ్ శశికాంత్ కొండల్ రెడ్డి రజినీకాంత్ గౌడ్ గాల్ రెడ్డి కామారెడ్డి లీగల్ సెల్ చైర్మన్ దేవరాజ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు

## భువనగిరిలో కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం! అభివృద్ధిని సాధించుకుందాం
### పాశం శివానంద్
### భువనగిరి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూనూరు ఎంపీటీసీ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పాశం శివానంద్ మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేసి రాష్ట్రాన్ని భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ అరాచక పాలనను అంతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు నిరుద్యోగులు యువతకు ఉపాధి కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అన్నారు కాంగ్రెస్ నేత పాశం శివానంద్ "దళిత బంధు "బీసీ బందు "మైనార్టీ బందు పేరిట ఆయా వర్గాలను దారుణంగా మోసం చేశారని ఆరోపించారు ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సూచించారు తెలంగాణ ప్రజల ఆశయాల కోసం ఆకాంక్షల కోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పదేళ్లు లో బిఆర్ఎస్ పాలనల్లో ఏ వర్గం ప్రజలకు న్యాయం జరగలేదని తెలిపారు పాశం శివానంద్ కాంగ్రెస్ కు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ఋణం తీర్చుకోవాలని అన్నారు కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు తెలంగాణలో ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని 6 గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూనూరు ఎంపీటీసీ పాశం శివానంద్

## భువనగిరిలో ప్రచార హెూరు.! బిఆర్ఎస్ లో చేరికల జోరు
### ప్రచారాన్ని పోరెత్తిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు
### అటుగడుగున పైళ్ళకు ప్రజల బ్రహ్మరథం.
### ర్యాకల శ్రీనివాస్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గం లో బిఆర్ఎస్ ప్రచార హెూరు.! పైళ్ళ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికల జోరుగా నడుస్తుంది పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపు ఖాయమని అన్నారు బిఆర్ఎస్ నేత ర్యాకల శ్రీనివాస్ భువనగిరి నియోజకవర్గం లో సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా పనిచేసిన నాయకుడు పైళ్ళ శేఖర్ రెడ్డి అని భువనగిరి నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి ఓటు వేయాలని కోరారు ర్యాకల శ్రీనివాస్ నియోజకవర్గంలోని మైనార్టీలంతా మా వైపే ఉన్నారని అన్నారు ఇంటింటి ప్రచారంలో నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన అడుగు అడుగున ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారని అన్నారు ప్రభుత్వ పథకాలే బిఆర్ఎస్ కి శ్రీరామరక్షా అని అత్యధిక మెజార్టీతో" హైట్రిక్ "విజయాన్ని అందించాలని కోరారు భువనగిరి బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



## బిఆర్ఎస్ గెలుపుకు మహ్మదాబాద్ లో ఇంటింటికి ప్రచారం
### మునుగోడు అభివృద్ధి కూసుకుంట్లకే సాధ్యం.! విద్యాసాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నీ గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాపురం శివరాత్రి విద్యాసాగర్ హాజరయ్యారు సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాలంటే బడుగు బలహీన వర్గాలు బలపడాలంటే మునుగోడు అభివృద్ధి చెందాలంటే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నీ గెలిపించాలని ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పచ్చిపాల పాపయ్య వార్డు నెంబర్ నల్లబో చైతన్య యాదవ్ సమరసింహారెడ్డి భుజంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## తిమ్మాపురంలో ఓటరు స్లీప్ లను పంపిణీ చేస్తున్న బిఎల్ఓ, గ్రామ పంచాయతీ సిబ్బంది

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 18 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లకు ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఓటరు స్లీప్ లను పంపిణీ చేస్తున్న బిఎల్ఓ రాచమల్ల రజిత శ్రీహరి మరియు తిమ్మాపురం గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ. ఓటరు స్లీప్ ల పంపిణీ కార్యక్రమానికి ముందు వార్డుల వారిగా, ఇంటి పేర్ల వారిగా ఓటరు స్లీప్ లను వర్గికరించుకున్నారు.ఓటరు స్లీప్ లను అందించిన తర్వాత ఆ కుటుంబ సభ్యుల నుంచి దృవికరించుకోవడానికి సంతకాలు నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉక్కుర్తి రమేష్, ఏఫ్ఏ తదితరులు పాల్గొన్నారు.



## పాటిమట్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 18 : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామములో శనివారం రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ , తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మరియు మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తుక్కాపురంలో ప్రాథమిక పాఠశాల స్వీపర్ ఆకస్మిక మరణం చెందిన షర్ఫోద్దీన్ కి శ్రద్ధాంజలి ఘటించించిన పాఠశాల యాజమాన్య కమిటీ



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 18 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వీపర్ గా పనిచేస్తున్న ఎండీ షర్ఫోద్దీన్ శనివారం రోజు ఉదయం:7-30 గంటలకు ఆకస్మాత్తుగా మరణించిన విషయం తెలుసుకున్న పాఠశాల యాజమాన్య కమిటీ మరియు స్థానిక సర్పంచ్ దయ్యాల రాజులు మృతుని మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం షర్ఫోద్దీన్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.



## షాక్.... షాక్....షాక్..
## "కొలనుపాక నుంచి వివిధ పార్టీల నాయకులు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 18 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కొలనుపాక నుండి వివిధ పార్టీల నాయకులు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రసమల్ల కొండల్, రాసమల్ల రేవంత్ కుమార్, రాసమల్ల రాంనరసయ్య , రాసమల్ల అమర్నాథ్, కాటం సాయిలు, కాటం వెంకటేష్, కాటన్ ప్రవీణ్ కుమార్, సుద్దాల రంజిత్ కుమార్, పగిడిపల్లి శ్రీను, బరాబర్ బాలు, ఇమిడి బాల నరసయ్య, ఇమ్మిడి రాజు, బరాబరి భూపతి, ఇమిడి భరత్ కుమార్, నార్ర సాయి చరణ్, బరాబరీ శ్రీకాంత్, బరాబరి నరేష్, రసమల కృష్ణ, రసంమల్ల లక్ష్మణ్, కల్లూరి నరసింహులు బి ఆర్ఎస్ పార్టీలో చేరారు.



## కాంగ్రెస్ బిజెపి పార్టీలకి బారి షాక్

నార్కట్ పల్లి వార్తా మిర్రర్:నార్కట్ పల్లి మండలంలోని నెమ్మని గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి 100 మంది నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీలో చేరిన వారిలో గంట్ల యాదగిరి రెడ్డి నార్కట్ పల్లి మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు,జాల మారాయ్య యాదవ్ కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు,నామిరెడ్డి సంతోష్ రెడ్డి యువ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి,బుర్రి యల్లేశ్ ఎస్ సి మోర్చ మండల ప్రధానకార్యదర్శి, బర్రీ వంశీ కిసాన్ మోర్చ కార్యదర్శి, బుర్రి ప్రవీణ్ మండల సోషల్ మీడియా కార్యదర్శి, బుర్రి రాకేష్, శంకర్ రెడ్డి, బుర్రిరమేష్,అరుణ్,లక్ష్మయ్య,కుమార్, బిక్షమయ్య,లింగయ్య,సరిత, యాదమ్మ శ్రీశైలం తదితరులు ఉన్నారు